www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక

# హంస కలం వార్త

HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి



EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:75 TUESDAY ,JULY 28,2026 PAGES:8 COST: 4 /-

ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 75 మంగళవారం 28 జూలై 2026 పేజీలు :8 వెల: 4/-



## పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర అస్వస్థత..

2

యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుదర్శన్ రెడ్డి
అరగంట పాటు ఆసుపత్రిలో గడిపిన వైద్యులు
మెదడు పనితీరు సాధారణ స్థితికి రావాల్సి ఉందన్న వైద్యులు

# హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా రేవంత్ సర్కార్..!



**హంసకలం వార్త :** హైడ్రా చీఫ్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా ప్రభుత్వం నిలవాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ అంశంలో లీగల్ ఒపీనియన్ తీసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్‌ను న్యూఢిల్లీ పంపించారు. అలాగే గతంలో కోర్టు ధిక్కారణ పిటిషన్లను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత.. సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌కు వెళ్లాలని యోజనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మిగతా2లో

## సింగరేణికి..కేసీఆర్ తీరని ద్రోహం చేశారు: కిషన్ రెడ్డి




**హంసకలం వార్త**

దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ(NTPC) కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు.కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో 2లో

## హైకోర్టు సంచలన నిర్ణయం..
## హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలగింపునకు ఆదేశాలు

-ఐజీ స్థాయి అధికారిని నియమించాలని సూచన
-చీఫ్ సెక్రటరీకి కోర్టు స్పష్టమైన ఆదేశాలు
-లోతుకుంబ భూవ్యవహారంపై విచారణ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు
-63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై తీవ్ర ఆగ్రహం
-బేషరతు క్షమాపణలు తెలిపిన రంగనాథ్




**హంసకలం వార్త**

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. వరుసగా కోర్టు ధిక్కరణ పిటిషన్లు నమోదవుతున్న నేపథ్యంలో ఆయన్ను కమిషనర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆయన స్థానంలో ఐజీ స్థాయి అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం సహించబోమని ధర్మాసనం స్పష్టం చేసింది. 2లో

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తొలిసారి ఈపీసీ విధానం

-ఇందిరమ్మ ఇళ్లకు టెండర్లు 2లో
-7,340 ఎల్ఐజీ ఫ్లాట్ల నిర్మాణానికి ఆహ్వానం
-10 ప్యాకేజీలు.. -16 టవర్లు.. 10 అంతస్తులతో నిర్మాణం
-అధికంగా ప్యాకేజీ-2లో 129 కోట్లతో 1440 ఫ్లాట్లకు..
-ఈ నెల 29 నుంచి.. ఆగస్టు 19 వరకు టెండర్ల స్వీకరణ

**హంసకలం వార్త**



పట్టణ గృహ నిర్మాణ పథకం కింద కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ఇంది రమ్మ టవర్ల నిర్మాణానికిసంబంధించి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. 2లో

# 150 ఏళ్లలో ఎన్నడూ లేని కరవు నెలకొంది

పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగాయన్న తుమ్మల
దీని కారణంగా రుతుపవనాల జాడ లేకుండా పోయిందని వెల్లడి


ప్రపంచంపై ప్రకృతి తీవ్రంగా దాడి చేస్తోందని తెలంగాణ వ్యవసాయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు.



# బడా బాబుల జోలికి వెళ్లని హైడ్రా



**హంసకలం వార్త :** రాష్ట్రంలో హైడ్రాను నిషేధిస్తే పేదల ఇళ్లు సురక్షితంగా ఉంటాయని తెలంగాణ బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు అన్నారు. హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై సోమవారం ఆయన స్పందించారు. ఈ తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టులాంటిదని అభివర్ణించారు. రంగనాథ్‌ను బలిపశువు చేశారని చెప్పారు. రేవంత్, మిగతా2లో



## ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు..

-జూరాల ప్రాజెక్టును తాకిన కృష్ణా జలాలు
-ప్రాజెక్టులోకి 22,600 క్యూసెక్కుల వరద ప్రవాహం
-ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలతో నీటి విడుదల
-త్వరలో శ్రీశైలంకు చేరనున్న వరద నీరు
-కొల్లాపూర్ లిఫ్ట్ ద్వారా రిజర్వాయర్లకు నీటి విడుదల

**హంసకలం వార్త :**ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా నదికి జలకళ వచ్చింది. మహా రాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడుతుం డటంతో ఎట్టకేలకు కృష్ణా జలాలు తెలంగాణలోని జూరాల 2లో

## రష్యా వ్యవసాయ భూముల పేరుతో రూ.1.10 కోట్ల సైబర్ మోసం..

**హంసకలం వార్త :**విదేశీ పెట్టుబడుల పేరుతో ఓ ప్రైవేట్ ఉద్యోగిని సైబర్ మోసగాళ్లు బురిడీ కొట్టించారు. భారీ లాభాలు వస్తాయంటూ నమ్మించి బాధితుడి నుంచి ఏకంగా రూ.1.10 కోట్లు కాజేశారు. రష్యాలో వ్యవసాయ భూములు కొనుగోలు చేస్తే తొలి మూడు నెలల్లోనే భారీ లాభాలు వస్తాయని నమ్మించి, దశలవారీగా బాధితుడి నుంచి నగదు దోచుకు న్నారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి మండలం నల్లగండ్ల హుడా కాలనీలో చోటు చేసుకుంది. నల్లగండ్ల హుడా కాలనీ మిగతా2లో



# విదేశీ యువతిపై అసభ్య ప్రవర్తన.

## సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ పై కేసు



**హంసకలం వార్త**

కొండాపూర్ ప్రాంతంలో విదేశీ యువతి పట్ల ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అసభ్యంగా ప్రవర్తించిన ఘటన వెలుగులోకి వచ్చింది. నెదర్లాండ్స్‌కు చెందిన యువతి తన బాయ్‌ఫ్రెండ్‌ను కలిసేందుకు మార్చి నెలలో భారత్‌కు వచ్చింది. సదరు యువతి.. తన బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి నివసిస్తుండగా, అదే ఇంట్లో మరో యువకుడు ఆదిత్య ఆనంద్ ఉంటు న్నాడు. అతడు సాఫ్ట్‌వేర్ 2లో

# హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా రేవంత్ సర్కార్..!

ఈ అంశంలో లీగల్ ఒపీనియన్ తీసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్‌ను న్యూఢిల్లీ పంపించారు. అలాగే గతంలో కోర్టు ధిక్కారణ పిటిషన్లను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత.. సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌కు వెళ్లాలని యోజనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. లోతుకుంట భూముల కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని తెలంగాణ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని అభిప్రాయపడింది. ఆయన్ని తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది.

# పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర అస్వస్థత..

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడం తెలిసిందే. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్ ఆసుపత్రికి వెళ్లారు. దాదాపు అర్ధగంట పాటు అక్కడే ఉండి వైద్యులను అడిగి సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రస్తుతం సుదర్శన్ రెడ్డికి అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని, అవసరమైతే విదేశీ నిపుణుల సలహాలు కూడా తీసుకుంటున్నామని కేసీఆర్ కు వైద్యులు వివరించారు. ఆయన అవయవాలన్నీ సరిగ్గా పనిచేస్తున్నాయని, మెదడు పనితీరు సాధారణ స్థితికి రావలసి ఉందని, దీనిపై స్పష్టత రావడానికి మరో 48 గంటల సమయం పడుతుందని తెలిపారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఎంత ఖర్చయినా సరే మెరుగైన వైద్యం అందించి పూర్తి కోలుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. వైద్యుల కృషి, దైవానుగ్రహం, ప్రజల ప్రార్థనలతో ఆయన త్వరలోనే కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. "ఏం చేస్తారో ఏమో తెలీదు.. మా పెద్ది సుదర్శన్ రెడ్డిని మాత్రం కాపాడండి" అని వైద్యులకు చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు.

# 150 ఏళ్లలో ఎన్నడూ లేని కరవు నెలకొంది

ప్రపంచంపై ప్రకృతి తీవ్రంగా దాడి చేస్తోందని తెలంగాణ వ్యవసాయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. గత 150 సంవత్సరాలలో ఎన్నడూ చూడని తీవ్ర కరవు పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరగడం వల్ల దేశానికి రావాల్సిన నైరుతి రుతుపవనాల జాడ లేకుండా పోయిందని, దాంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. దీని ప్రభావం వచ్చే మార్చి, ఏప్రిల్ నెలల వరకు ఉండే అవకాశం ఉందని, రాబోయే రోజుల్లో సరైన వర్షాలు కురవవని ఐఎండీ మరియు అంతర్జాతీయ వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే నెలలో కురిసే స్వల్ప వర్షాలు కేవలం మెట్ట పంటలకు మాత్రమే ఉపయోగపడతాయని, ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగు చేయడం చాలా కష్టతరమని స్పష్టం చేశారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు తక్కువ సమయంలో, తక్కువ నీటితో పండే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా తీర్చిదిద్ది రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ కమిటీల పనితీరును పరిశీలించేందుకు 6 ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేశామని, ఇవి వారం రోజుల పాటు తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు.

# హైకోర్టు సంచలన నిర్ణయం.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలగింపునకు ఆదేశాలు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని సర్వే నంబర్ 1, 2లలో ఉన్న 40 ఎకరాల భూమికి సంబంధించిన వ్యవహారం విచారణకు వచ్చిన సందర్భంగా రంగనాథ్ అఫిడవిట్ దాఖలు చేశారు. ఆ భూమిలోకి హైడ్రా సిబ్బంది ప్రవేశించలేదని, ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదని అందులో పేర్కొన్నారు. వాస్తవాలను వక్రీకరించి పిటిషనర్ కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కోర్టులు, న్యాయవ్యవస్థపై తమకు అత్యున్నత గౌరవం ఉందని పేర్కొంటూ జరిగిన పరిణామాలకు బేషరతుగా క్షమాపణలు కోరారు. అయితే రంగనాథ్ వివరణతో సంతృప్తి చెందని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రంగనాథ్‌పై ఇప్పటికే దాదాపు 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలయ్యాయని గుర్తు చేసింది. ఒకే అధికారిపై ఇన్ని కోర్టు ధిక్కరణ కేసులు ఎందుకు నమోదవుతున్నాయని ప్రశ్నించింది. కోర్టు మధ్యంతర ఉత్తర్వులను పాటించకుండా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందా అని ప్రభుత్వ న్యాయవాదిని నిలదీసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే తీరును ఉపేక్షించలేమని స్పష్టం చేసింది. హైకోర్టు తాజా ఆదేశాలు హైడ్రా వ్యవహారంలో కీలక పరిణామంగా మారాయి. కమిషనర్ మార్పుతో పాటు ఐజీ స్థాయి అధికారిని నియమించాలని ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తొలిసారి ఈపీసీ విధానం

ఇళ్ల (ఫ్లాట్ల) కేటాయింపు తరువాతే నిర్మాణాలు చేపట్టాలని ఇప్పటికే నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యేలోపు టవర్ల నిర్మాణానికి సంబంధించిన టెండర్ల వ్యవహారాన్ని కూడా పూర్తిచేసేందుకు హౌసింగ్ బోర్డు చర్యలు చేపట్టింది. హైదరాబాద్ మహానగరం పరిధిలోని 24 నియోజకవర్గాల్లో.. ఇప్పటివరకు స్థలాలు గుర్తించిన 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఎల్ఐజీ టవర్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు టెండర్లను ఆహ్వానించింది. బుధవారం (ఈ నెల 29) నుంచి ఆగస్టు 19 మధ్యాహ్నం 3 గంటల వరకు టెండర్లను స్వీకరించనున్నారు. మొత్తం 16 ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఎల్ఐజీ టవర్లను 10 ప్యాకేజీలుగా విభజించి టెండర్లను ఆహ్వానించారు. ఒక్కో టవర్‌ను స్టిల్ట్ ం 10 అంతస్తులతో నిర్మించాలని టెండర్ నోటీసులో పేర్కొన్నారు. నిర్మాణాన్ని సంప్రదాయ/మోనోలిథిక్ కాంక్రీట్ నిర్మా ణం లేదా మరేదైనా వినూత్న సాంకేతికత (షీర్‌వాల్ టెక్నాలజీ/ప్రీకాస్ట్ టెక్నాలజీ లేదా తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆమోదించిన విధంగా)తో ఒక్కో ఫ్లాట్‌ను 528.58 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాలని పేర్కొన్నారు. దీంతోపాటు నేల పరిస్థితులకు తగిన పునాదులు, సివిల్ పను లు, అంతర్గత మౌలిక సదుపాయాల కింద నీటి సరఫరా, శానిటరీ ఫిట్టింగ్‌లు, అంతర్గత విద్యుదీకరణ, లిఫ్టులు, ఫైర్ సేఫ్టీతో నిర్మాణాలు ఉండాలని టెండర్ నోట?సలో పొందుపరిచారు. అంతేకాకుండా.. ఈ పనులన్నింటికీ రెండేళ్ల డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ (నిర్మాణంలో ఏవైనా లోపాలు, తప్పులు ఉంటే వాటికి నిర్మాణ సంస్థే బాధ్యత వహించే) నిబంధనను కూడా పెట్టారు. జీహెచ్ఎంసీ లైసెన్స్ ఉన్న బిల్డర్లు ఈ టెండర్లలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తొలిసారిగా ఇంజనీరింగ్-ప్రొక్యూర్‌మెంట్-కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. ఈ విధానం ఎక్కువగా జాతీయ రహదారులు, రాష్ట్రంలోని ప్రత్యేక కారిడార్ల నిర్మాణంలో ఉంటుంది. త్వరితగతిన నిర్మాణం, నాణ్యతతో ఉండేందుకే ఈపీసీ పద్ధతిని తీసుకొస్తున్నట్టు హౌసింగ్ బోర్డు ఇంజినీరింగ్ విభాగం అధికారులు తెలిపారు. హౌసింగ్ బోర్డు టెండర్ నోట?సలో ఇచ్చిన ప్యాకేజీల ప్రకారం.. ఒక్క హైదరాబాద్ జిల్లా పరిధిలోనే దాదాపు 3,500 ఫ్లాట్లు రానున్నాయి. ఆ తరువాత రంగారెడ్డి జిల్లాకు 1,920, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు 1,920 చొప్పున ఫ్లాట్లు దక్కనున్నాయి.

**తొలి విడతలోని 10 ప్యాకేజీలు ఇవే..**

ప్యాకేజీ-1లో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లిలో 480 ఫ్లాట్లు, మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని జల్‌పల్లి వద్ద 480 ఫ్లాట్లు కలిపి మొత్తం 960 ఫ్లాట్లకు రూ.86.40 కోట్లతో టెండర్ ఇచ్చారు.

ప్యాకేజీ-2లో హైదరాబాద్ జిల్లా పరిధిలోని నాంపల్లి వద్ద ఉన్న రెడ్‌హిల్స్‌లో 480 ఫ్లాట్లు, కుల్సుంపురలో 480, బహదూర్‌పురలోని ముసలైగూడలో 480 ఫ్లాట్లు కలిపి మొత్తం 1440 ఫ్లాట్లకు రూ.129.60 కోట్లతో టెండర్. (అన్ని ప్యాకేజీల్లో ఇదే అత్యధికం).

ప్యాకేజీ-3లో రూ.86.40 కోట్లతో రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని రాయదుర్గంలో 480 ఫ్లాట్లు, షేక్‌పేట మండలంలోని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో 360 ఫ్లాట్లు, హకీంపేట దర్గాలో 120 ఫ్లాట్లు.

ప్యాకేజీ-4: హైదరాబాద్ జిల్లా పరిధిలోని సైదాబాద్ మండలం గడ్డిఅన్నారంలో 480 ఫ్లాట్లు, అంబర్‌పేట మండలంలోని అంబర్‌పేట సీపీఎల్‌లో 480 ఫ్లాట్లకు రూ.86.40 కోట్లతో టెండర్.

ప్యాకేజీ-5: రూ.55.80 కోట్లతో బేగంపేట మండలంలోని పాటిగడ్డలో 480 ఫ్లాట్లు, తిరుమలగిరి మండలంలోని బోయిన్‌పల్లిలో 140 ఫ్లాట్లు.

ప్యాకేజీ-6: రూ.43.20 కోట్లతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి మండలంలోని కేపీహెచ్‌బీ కాలనీలో 480 ఫ్లాట్లు.

ప్యాకేజీ-7: రూ.43.20 కోట్లతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారంలో 480 ఫ్లాట్లు.

ప్యాకేజీ-8: రూ.43.20 కోట్లతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి మండలంలోని కౌకూర్‌లో 480 ఫ్లాట్లు. ప్యాకేజీ-9: రూ.43.20 కోట్లతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలంలోని పోచారం ఎల్ఐజీ కాలనీలో 480 ఫ్లాట్లు.

ప్యాకేజీ 10: రూ.43.20 కోట్లతో రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని బండ్లగూడ ఎల్ఐజీ కాలనీలో 480 ఫ్లాట్లు.

# ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు..

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా నదికి జలకళ వచ్చింది. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడుతుండటంతో ఎట్టకేలకు కృష్ణా జలాలు తెలంగాణలోని జూరాల ప్రాజెక్టును తాకాయి. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లకు వరద పోటెత్తడంతో అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని వదులుతుండగా, జూరాలకు ఆదివారం రాత్రికి 22,600 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. సోమవారం ఈ ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం జూరాల జలాశయంలో నీటి నిల్వ 5.897 టీఎంసీలకు చేరింది. ఎగువ నుంచి ఇదే స్థాయిలో వరద కొనసాగితే, త్వరలోనే శ్రీశైలం ప్రాజెక్టుకు కూడా ప్రవాహం మొదలయ్యే అవకాశం ఉందని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండిన తర్వాతే ఎత్తిపోతల పథకాలకు, కాలువలకు నీటిని అందిస్తామని ప్రాజెక్టు డీఈ నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు.మరోవైపు, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని మహాత్మాగాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ (ఎంజీఎల్ఐ) ద్వారా సోమవారం నుంచి రిజర్వాయర్లకు నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఇన్‌చార్జి ఈఈ లోకిలాల్ తెలిపారు. సింగోటం, జొన్నలబొగుడ, గుడిపల్లి రిజర్వాయర్లను నిరంతరాయంగా నింపుతామని, ఈ నేపథ్యంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. దేశవ్యాప్తంగా సుమారు 90 శాతం మేర రుతుపవనాలు విస్తరించడంతో పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి.

## బడా బాబుల జోలికి వెళ్లని హైడ్రా

ఈ నేపథ్యంలో ఈ అంశంపై సోమవారం ఆయన స్పందించారు. ఈ తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టులాంటిదని అభివర్ణించారు. రంగనాథ్‌ను బలిపశువు చేశారని చెప్పారు. రేవంత్, ఎంఐఎం కనుసన్నల్లో హైడ్రా నడిచిందని విమర్శించారు. ఫాతిమా కాలేజీ, బడాబాబుల జోలికి హైడ్రా వెళ్లలేదని గుర్తు చేశారు. తొలి నుంచి పేదల ఇళ్లే హైడ్రా టార్గెట్ చేసిందని మండిపడ్డారు. హైడ్రాను రద్దు చేయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సర్కార్‌ను టీబీజేపీ చీఫ్ రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. లోతుకుంట భూముల కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థాయిలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని తేల్చి చెప్పింది. ఆయన్ని తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. కోర్టు ఆదేశాలను ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీలు స్వాగతించాయి.

## సింగరేణికి..కేసీఆర్ తీరని ద్రోహం చేశారు

-మొదటిపేజీ తరువాయి

సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్ఎస్, కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## రష్యా వ్యవసాయ భూముల పేరుతో రూ.1.10 కోట్ల సైబర్ మోసం..

రంగారెడ్డి జిల్లా: విదేశీ పెట్టుబడుల పేరుతో ఓ ప్రైవేట్ ఉద్యోగిని సైబర్ మోసగాళ్లు బురిడీ కొట్టించారు. భారీ లాభాలు వస్తాయంటూ నమ్మించి బాధితుడి నుంచి ఏకంగా రూ.1.10 కోట్లు కాజేశారు. రష్యాలో వ్యవసాయ భూములు కొనుగోలు చేస్తే తొలి మూడు నెలల్లోనే భారీ లాభాలు వస్తాయని నమ్మించి, దశలవారీగా బాధితుడి నుంచి నగదు దోచుకున్నారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి మండలం నల్లగండ్ల హుడా కాలనీలో చోటుచేసుకుంది. నల్లగండ్ల హుడా కాలనీకి చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగిని సైబర్ కేటుగాళ్లు లక్ష్యంగా చేసుకున్నారు. రష్యాలో వ్యవసాయ భూముల్లో పెట్టుబడి పెడితే 100 ఎకరాలకు తొలి మూడు నెలల్లోనే రూ.27 లక్షల వరకు లాభం వస్తుందని ఆశ చూపారు. భూముల యాజమాన్య హక్కులు పూర్తి పారదర్శకంగా ఉంటాయని, పెట్టుబడిదారులకు వాటాల రూపంలో హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, పెట్టుబడి ప్రక్రియను ప్రత్యక్షంగా చూపించేందుకు రష్యాకు తీసుకెళ్తామని చెప్పి బాధితుడిలో నమ్మకం కల్పించారు. కేటుగాళ్ల మాటలను నమ్మిన బాధితుడు విడతల వారీగా మొత్తం రూ.1.10 కోట్లు బదిలీ చేశాడు. అనంతరం హామీ ఇచ్చిన లాభాలు రాకపోవడం, నిందితులు అందుబాటులో లేకపోవడంతో తాను మోసపోయినట్లు గుర్తించాడు. దీంతో బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల బ్యాంకు ఖాతాలు, డిజిటల్ లావాదేవీలు, కమ్యూనికేషన్ వివరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీసులు హెచ్చరిక జారీ చేశారు. స్టాక్ మార్కెట్, విదేశీ పెట్టుబడులు, వ్యవసాయ భూములు, క్రిప్టో, షేర్లు లేదా ఇతర పెట్టుబడుల పేరుతో అధిక లాభాలు వస్తాయని చెప్పే అపరిచిత వ్యక్తులు లేదా సంస్థలను గుడ్డిగా నమ్మవద్దని సూచించారు. పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సంస్థల విశ్వసనీయతను అధికారికంగా ధ్రువీకరించుకోవాలని, అనుమానాస్పద ఆఫర్లు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## విదేశీ యువతిపై అసభ్య ప్రవర్తన..

కొండాపూర్ ప్రాంతంలో విదేశీ యువతి పట్ల ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అసభ్యంగా ప్రవర్తించిన ఘటన వెలుగులోకి వచ్చింది. నెదర్లాండ్స్‌కు చెందిన యువతి తన బాయ్‌ఫ్రెండ్‌ను కలిసేందుకు మార్చి నెలలో భారత్‌కు వచ్చింది. సదరు యువతి.. తన బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి నివసిస్తుండగా, అదే ఇంట్లో మరో యువకుడు ఆదిత్య ఆనంద్ ఉంటున్నాడు. అతడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో బాయ్‌ఫ్రెండ్ ఇంట్లో లేని సమయంలో ఆదిత్య ఆనంద్ తన పట్ల అసభ్యంగా ప్రవర్తించేవాడని నెదర్లాండ్స్ యువతి ఆరోపణలు చేసింది. యువకుడి చేష్టలతో విసిగిపోయిన యువతి.. భారత్ నుంచి తిరిగి నెదర్లాండ్స్‌కు వెళ్లి అక్కడి ఎంబసీకి ఫిర్యాదు చేసింది. మూడు రోజుల క్రితం యువతి తిరిగి హైదరాబాద్‌కు వచ్చింది. జరిగిన విషయాలన్నింటినీ గచ్చిబౌలి పోలీసులకు వివరించింది. యువతి ఫిర్యాదు ఆధారంగా ఆదిత్య ఆనంద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ప్రస్తుతం యువకుడు పరారీలో ఉన్నాడు. యువకుడిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.


## సంపాదకీయం

# శిల్పంతోనే కవిత అజరామరం

తెలుగు సాహిత్య చరిత్రలో వచన కవితా ఆవిర్భావం ఒక చారిత్రక అవసరం. ఛందస్సుల సంకెళ్ళను తెంచుకుని, సామాన్యుడి భాషలో, ఆధునిక భావాలను ప్రకటించే సాధనంగా ఇది రూపుదిద్దుకుంది. అయితే ఛందస్సు లేనంత మాత్రాన వచన కవితకు నియమాలు లేవని భావించలేం. పద్యానికి గణాలు ఎలాగో, వచన కవితకు 'శిల్పం' అలా ప్రాణాధారం. వస్తువు ఎంత గొప్పదైనప్పటికీ, సరైన శిల్పం తోడు కాకపోతే కేవలం వార్తగానో, నినాదంగానో మిగిలిపోతుంది. కవిత్వానికి కళాత్మకతను, గాఢతను, సార్వకాలికతను చేకూర్చేది శిల్పమే.కవిత్వంలో శిల్పం అంటే 'అభివ్యక్తి నైపుణ్యం'. ఒక వస్తువును కవిత్వంగా మలిచే క్రమంలో కవి అనుసరించే పద్ధతి, పదాల ఎంపిక, భావాల అమరిక – వీటన్నింటి కలయికే శిల్పం. ఆంగ్లంలో దీన్ని 'క్రాఫ్ట్' లేదా 'టెక్నిక్' అని పిలుస్తారు. పాశ్చాత్య విమర్శకుడు ఎజ్రా పౌండ్ "కవిత్వం అనేది ఒక శక్తివంతమైన భాషా ప్రయోగం" అంటాడు (గాశీవ్‌తీఎ అం శ్రీఖఅస్త్రఋుస్త్రవ ఎష్ఘుతీస్త్రవస ఇష్ట్ర ఎముఅఅస్త్ర ిశ్‌ష్ట్రవ బ్‌ఎశీర్ ఎవస్త్రతీవవ). ఆ శక్తిని ప్రసాదించేది శిల్పమే. వచన కవితా శిల్పంలో అత్యంత ప్రధానమైన లక్షణం క్లుప్తత. గద్యంలో వివరణకు తావుంటుంది, కానీ కవిత్వంలో సూచన మాత్రమే ఉండాలి. ఒక పెద్ద వృక్షాన్ని విత్తనంలో దాచినట్లుగా, ఒక భారీ అనుభూతిని ఒక చిన్న వాక్యంలో ఇమడ్చడమే క్లుప్తతలోని పరమార్థం. అనవసరమైన విశేషణాలను, వ్యర్థ పదాలను తొలగించినప్పుడే కవితకు పదును వస్తుంది. ఈ పదునే పాఠకుడి హృదయం లోకి చొచ్చుకుపోతుంది. క్లుప్తతతో పాటు కవితకు ఉండాల్సిన మరో లక్షణం గుప్తత. ప్రతి విషయాన్ని అరటిపండు వలిచి పెట్టినట్లు చెప్పేస్తే అది వ్యాసమవుతుంది. కవిత్వం ఎప్పుడూ కొంత రహస్యాన్ని తనలో దాచుకోవాలి. "కప్పి చెప్పేది కవిత్వం, విప్పి చెప్పేది విమర్శ" అంటారు సినారె. కవిత్వానికి ఆప్తత అనేది ఒక ఆత్మ వంటిది. కవి చెప్పే మాట పాఠకుడికి పరాయిదిగా అనిపించకూడదు. తన ఇంట్లో జరిగిన సంఘటనలాగో, తన గుండెల్లో మెదిలిన ఆవేదనలాగో అది అనిపించాలి. ఈ ఆప్తత సాధించాలంటే కవి వాడే భాష పాఠకుడికి సన్నిహితంగా ఉండాలి. సామాన్యుడి గొంతుకను పట్టుకోవాలి. అదే సమయంలో, కవిత్వంలో 'వక్రత' కూడా అవసరమే. లోకంలో అందరూ చూసే వస్తువునే కవి చూస్తాడు, కానీ అందరూ చూసే విధంగా కాకుండా ఒక భిన్నమైన కోణంలో దాన్ని ప్రదర్శిస్తాడు. సూటిగా చెప్పే మాట కంటే, వంకరగా లేదా వ్యంగ్యంగా చెప్పే మాట కవిత్వంలో ఎక్కువ గాఢతను కలిగి ఉంటుంది. కుంతకుడు చెప్పినట్లు "వక్రోక్తిః కావ్య జీవితం". వచన కవితా శిల్ప నిర్వహణలో కవికి ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసము అనే మూడు శక్తులు ఆయుధాలుగా పనిచేస్తాయి. ప్రాచీన ఆలంకారికులు వీటిని కావ్య హేతువులుగా పేర్కొన్నారు. ప్రతిభ అనేది కవికి సహజంగా ఉండే సృజనాత్మక దృష్టి. వ్యుత్పత్తి అంటే లోకజ్ఞానం, అధ్యయనం ద్వారా లభించే పాండిత్యం. అభ్యాసం అంటే నిరంతర సాధన. ఒక అద్భుతమైన కవిత ఒక్క రోజులో పుట్టదు. అనేకమార్లు రాసి, సరిదిద్దుకుని, అనవసరమైన భాగాలను తొలగించి మెరుగులు దిద్దడం ద్వారానే శిల్పం రాణిస్తుంది. భాష అనేది కవిత్వానికి ప్రాథమిక పనిముట్టు. పదజాలం మీద పట్టు లేని కవి శిల్పాన్ని నిర్మించలేడు. శామ్యూల్ టేలర్ కోలరిడ్జ్ "కవిత్వం అంటే ఉత్తమ పదాలను ఉత్తమ క్రమంలో అమర్చడం" అని నిర్వచించారు (గాశీవ్‌తీఎ:ిష్ట్రవ ఎవర్ ఇశీతీంం అఅిష్ట్రవ ఎవర్ శీతీఎవతీ). తెలుగు భాషలో నుడికారాలు, జాతీయాలు, పలుకుబడులు వచన కవితకు ఒక గొప్ప బలాన్నిస్తాయి. మట్టి వాసన కలిగిన పదాలను, సామాన్యుల వాడుకలో ఉన్న విలక్షణమైన ప్రయోగాలను కవిత్వంలోకి ఆహ్వానించాలి. పదాల మధ్య ఉండే ఖాళీలు కూడా కవితా శిల్పంలో భాగమే. ఆ ఖాళీలే పాఠకుడికి ఆలోచించే సమయాన్ని ఇస్తాయి. అందుకే వచన కవితలో నిశ్శబ్ద శిల్పం కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అలంకారాలు, ప్రతీకలు, పదచిత్రాలు వచన కవితా సౌధానికి సౌందర్య హేతువులు. ప్రాచీన కాలంలో ఉపమాలంకారం ప్రధానంగా ఉండేది, కానీ ఆధునిక కవిత్వంలో ప్రతీకల (గాఎఎశీశ్రీం) వాడకం పెరిగింది. ఇలియట్ వంటి కవులు ప్రతీకవాదానికి పెద్దపీట వేశారు. ఒక మూర్తమైన వస్తువు ద్వారా అమూర్తమైన భావనను వ్యక్తీకరించడమే ప్రతీక. ఇది కవితకు లోతును పెంచుతుంది. అలాగే పదచిత్రాలు (×ఝుస్త్రవతీఎ) కవిత్వానికి దృశ్యరూపాన్ని ఇస్తాయి. కేవలం రంగులు, రుచుల వర్ణనలే కాకుండా, మానసిక స్థితిగతులను ప్రతిబింబించే పదచిత్రాలను సృష్టిం చడం గొప్ప శిల్పం. నాటకీయత అనేది వచన కవితకు ప్రాణం పోస్తుంది. తిక్కన "ఉభయ కావ్య ప్రౌఢి" గురించి చెప్తూ నాటకీయత ప్రాధాన్యతను నాడే గుర్తించారు. ఆధునిక కవిత్వంలో సంభాషణా శైలిని ఉపయోగించడం, ఒక సమస్యను ఉద్రిక్తతతో కూడిన ముగింపు వైపు తీసుకెళ్లడం వంటివి నాటకీయ శిల్పంలో భాగాలు. ఇది పాఠకుడిని కవితలో లీనం చేయడమే గాక, కవితా వస్తువు పట్ల అతనికి ఒక స్పష్టమైన అవగాహనను కలిగిస్తుంది. తెలుగు వచన కవితా ప్రయాణంలో శిల్పం అనేక మార్పులకు లోనైంది. అభ్యుదయ కవిత్వంలో శ్రీశ్రీ శబ్ద వైవిధ్యం, నాద సౌందర్యంతో కూడిన శిల్పాన్ని ప్రవేశపెట్టారు. "మరో ప్రపంచం మరో ప్రపంచం" అన్న పిలుపులో ఒక ఉత్సాహం, ఒక లయ ఉంది. దిగంబర కవిత్వంలో భాష పచ్చిగా, ఆవేశపూరితంగా ఉండి ఒక కొత్త శిల్పాన్ని ఆవిష్కరించింది. విప్లవ కవిత్వం ప్రజల భాషను, జానపద లయలను స్వీకరించి శిల్పాన్ని విస్తృతం చేసింది. స్త్రీవాద, దళిత కవిత్వాల్లో అనుభవం నుండి పుట్టిన సత్యం ఒక శక్తివంతమైన శిల్పంగా రూపాంతరం చెందింది. వీరి కవిత్వంలో భాష కేవలం వ్యక్తీకరణ సాధనం కాదు, అది ఒక పోరాట పటిమను సంతరించుకుంది. జానపదుల పాటల్లో ఉండే లయ, ఎత్తుగడలు, ముగింపులు ఆధునిక కవులకు గొప్ప పాఠాలు నేర్పాయి. "ఉల్లాయాచీ–చొల్లాయాచీ/ పొద్దూ పొద్దూ ఒక చాయ/ పొద్దెక్కీ ఒక చాయ/ పొద్దూపోయె చెల్లెమ్మా/పొన్న పూచాయ" వంటి వర్ణనల్లో ఉండే దృశ్యరూపక శిల్పం అమోఘం. మౌఖిక సాహిత్యంలో గాఢతను, సూటిదనాన్ని వచన కవితా శిల్పంలోకి అన్వయించుకోవడం వల్ల కవిత్వం మరింత జనరంజకమైంది. ప్రకృతిలోని వస్తువులను అత్యంత సున్నితంగా వర్ణించే జానపద శైలి, ఆధునిక కవుల పదచిత్రాలకు ప్రేరణనిచ్చింది. ఈ మట్టి వాసన కలిగిన శిల్పమే తెలుగు వచన కవితకు ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. కవి నిరంతరం శిల్పాన్ని మెరుగుపరుచుకోవాలి. టెక్నాలజీ, గ్లోబలైజేషన్ వంటి అంశాలు మన జీవితాలను ప్రభావితం చేస్తున్న వేళ, ఆ మార్పులను పట్టుకోవడానికి భాషను కూడా అంతే ఆధునికంగా మార్చుకోవాలి. శిల్పం నిర్జీవ చట్రం కాదు, అది

# సామాజిక విపత్తులతో సంఘర్షణే నా రచన!




జూపాక సుభద్ర సాహిత్యంలో చండాలిక! మారుమూల గ్రామం నుంచి తెలుగు సాహిత్యంలోకి దూసుకొచ్చిన పల్లె చుక్క. సంపద్వంతమైన తెలంగాణ జీవభాషతో తెలుగు సారస్వతానికి సొగసులద్దిన విద్వత్తేజం. మెరుపుల ముక్కు పుల్లలు పోగొట్టుకున్న అవ్వల, అక్కల, బిడ్డెల నేలలో నిత్య సాంస్కృతికాన్వేషి. చరిత్ర యాదుల భద్రాక్షరి. తెలుగు సాహిత్యంలో కడ మనుషుల జీవన సౌందర్యాలను గునుగుపూలై పూసిన తెలంగాణి. అట్టడుగు నుంచి అధికారి దాకా ఎదిగిన తన ఆత్మకథనమ్ 'గునుగుపూలు' విడుదలైన సందర్భంగా ఆమెతో సంభాషణ.

**–మీ ఆత్మకథనమ్ 'గునుగుపూలు' నేపథ్యం ఏమిటి?**

నాకు అక్షర జ్ఞానం అందిన కాన్నుంచి ఎటు చూసినా, ఏమి చదివినా మాది గాని భాషలో, మావి కాని జీవితాలు కవిత్వంగా, కథలుగా, నవల్లుగా, నాటకాలుగా, నాట్యాలుగా, గాత్రాలుగా, మా చుట్టూతా ఆవరించి వున్నయి. సమాజంలో చూస్తే, శ్రామిక జాతులు బహుళంగా ఉన్నాయి, కొన్ని విశ్రాంతి జాతులున్నాయి. సమాజంలో నానాజాతి సమూహాలున్నా విశ్రాంతి జాతుల చరిత్రలు, సాహిత్యాలు, కళలు, వారి ఆచార సంప్రదాయాలనే తిప్పించి, మల్లిచ్చి వాటినే సాహిత్యాలు, కళలు, చరిత్రలుగా చెబుతున్నాయి, రాస్తున్నాయి, ప్రచారం చేస్తున్నాయి. ఆ విశ్రాంతి జాతులు ఎంతగా మాయ చేస్తున్నారంటే, మా సాహిత్యాలు, కళలు, చరిత్రల నుంచి మేము పరాయీకరణ చెందేట్టుగా. శ్రమజాతుల్లో కూడా అట్టడుగు, అంటరాని జాతులు ఎట్లా బతికినయి? వారి ఆచార సంప్రదాయాలు, పుట్టుకలు, పురుల్లు, మందు మాకులు, పెండ్లి పేరంటాలు, ఆటలు, పని పాటలు.... ఇవేవీ 'మెయిన్ స్ట్రీమ్ చరిత్ర' చెంపకానలే. సాహిత్యాల సరసకు చేరలే. ఈ దేశంలో నేనెవరినీ...? నేను నడిచొచ్చిన దారుల్ని, యెదిగొచ్చిన యెన్నెలని, సాహితీ లోకానికి బొమ్మకట్టి పటమేసిన నా ఆత్మకథనమే 'గునుగుపూలు'.

**–మీ సాహిత్యంలో అట్టడుగు కుల, జెండర్ జీవితాలకు కనిపించే ప్రాధ్యాన్యతకు నేపథ్యం?**

నా జీవితం -- సాహిత్యం వేరువేరు కావు. నా సాహిత్యానికి నా అనుభవాలే ప్రమాణం. ఎనుకటి ఏడు తరాల్లో, ముందు మూడు తరాల్లో బూములు, చదువులు, ఉద్యోగాలు, బతుకు దెరువు లేని, అంటరాని, ఎట్టి మాదిగ మహిళను. కుండలు, దొంతులు, బోకెలు, సిప్పలు దప్పా, కన్ను బొడుసుకున్నా, కాయితమ్ముక్క కనబడని యిలవరసలున్న ఇల్లు మాది. నా ఎండా కాలం నీటి బుడగ లాంటి చదువుకు, ఏ సన్నగాలి సకిలించినా, మటాష్. నా చదువు ఆగకుండా, ఆఖరి దాకా సాగడం అద్భుతమే. నా పూర్తి జీవితం ఉద్యమాల్లోనే అమరత్వం అనుకుంటే, ప్రభుత్వ పాలనా వ్యవస్థలు నడిపే ఆఫీసరమ్మ నైతానని, వీటన్నింటి కంటే, కవయిత్రిని, రచయిత్రినవుతానని అవ్వ తోడు ఏనాడూ కలగనని కత. భారత సామాజిక ఉత్పత్తి రంగంలో శ్రమశక్తిగా వున్నదంతా బహుజన కులాల మహిళలే. రోడ్లు ఊడ్చే మునిసిపల్ వర్కర్స్, కక్కోసులు కడిగే సఫాయి కార్మికులు, ఇండ్లల్లో పని మనుషులు, కులం పేరుతో లైంగిక వెట్టికి గురయ్యే జోగినీలు, వ్యవసాయ కూలీలు, అడ్డా కూలీలు, తట్టలు మోసే లేబర్ పనోళ్ళు, మట్టి పనోల్లు, అసంఘటిత రంగాల్లో గౌరవం, ఆర్థిక విలువ లేని హీన రూపాలుగా చూడబడుతున్న శ్రమల్లో, మార్జినలైజ్ చేయబడిన మహిళలు నా రచనా వస్తువులు. నా జీవితం చుట్టూ కుల, జెండర్ వివక్షలు, అణచివేతలను ప్రతిఘటిస్తున్న పరిస్థితులు, మనుషులే నా సాహిత్య వస్తువులయ్యాయి.

**–రచయిత్రిగా ఎదిగే క్రమంలో ఏమైనా అవాంతరాలు?**

జీవితంలో నిరాటంకంగా చదివినాను, ఉన్నతోద్యోగిగా ఎదిగినాను, రచయిత్రిగా నిలబడినానంటే, ఇదంతా నా ఒక్కదాని వల్లే జరగలేదు, చాలామంది నా వెనుక నిలబడ్డారు. వాళ్లంతా నాకు సదా యాదులు. కులం, జెండర్ నిరంతర వివక్షలు, అణచివేతలు నాకు మానని గాయాలు. ఆ గాయాల అనుభవాలను చెప్పుకోవడం, రాతల్లో వ్యక్తం కానివ్వడం, ఈ దేశంలో అంత సులువు కాదు. తెలుగు సాహిత్య చరిత్రలో మాదిగ మహిళ అస్తిత్వ గొంతు బలంగా కనిపించదు. నేను ఉద్యోగినైనపుడు, దళిత ఉద్యోగినని నా సర్టిఫికెట్ పత్రాల వల్ల తెలిసినా ఉద్యోగ సమాజం ఆ విషయాన్ని బాహ్యంగా ప్రస్తావించదు కానీ, సాహిత్య సమాజం మాత్రం 'దళిత రచయిత్రి'నని నా సామాజిక పరిధిని తగ్గిస్తుంది! ప్రపంచ రచనా ప్రస్థానంలో నేనూ, నా అస్తిత్వం లేదనే వేదన చాలా కుంగదీస్తుంది. సామాజిక ధర్మాగ్రహం తెప్పిస్తుంది. నోటి సాహిత్యమే గాని, రాత సాహిత్యానికి వందల మైళ్ళ దూరంగా వున్న జాంబవ సమాజం నుంచి వచ్చిన రచయిత్రిని. అందుబాటులో వున్న సాహిత్యాన్ని చదవడమే గాక, నేను అధ్యయనంలో మునగడానికి ఎన్నెన్నో అసాధారణ పరిస్థితులు పురికొల్పినయి. సాహిత్యమంటే, ప్రయోజనాలంటే ఏమిటో తెలియని అవస్థ! నిజానికి అధ్యయనాన్ని మించి-- నేనెవరిని? నా సామాజిక జెండర్ స్థితి ఏమిటి? అనే వాస్తవిక అనుభవాలే నాకు ప్రశ్నించేటట్లు నేర్పినయి. సామాజిక విపత్తులతో సంఘర్షణలే నా రచనలు. వీటిని మెచ్చుకొని, మెడల మీద వేసుకుని, ప్రోత్సహించిన పత్రికలు లేకుండె. బాగా లేవనీ, నాసిరకం రచనలనీ, అర్థం కాని భాషనీ అచ్చుకు నిరాకరించిన, నిరుత్సాహపరిచిన నీరసాలే చాలా కాలమ్ వెంబడించినయి. తర్వాత్తర్వాత నా రచనలకు దొరికిన ప్రోత్సాహాలు మర్చిపోలేనివి.

**–ప్రత్యేకంగా తెలంగాణ తెలుగులో రాసే మీ రచనల్లో భాషా సమస్యలు?**

చాలామంది "మీ భాష మార్చండి, చదువుకున్నారు కదా, చదువుకున్న భాషలో రాయండి. మీ తెలంగాణ అర్థం కావట్లేదు. మీ సాహిత్యం విస్తృతంగా అందరికీ అందాలంటే, తెలంగాణ మాండలికంలో కన్నా, మెయిన్ స్ట్రీమ్ తెలుగులో రాయండి" అనేవారు. భాష, బతుకు వేరు వేరు ఉండవు. పాలేరు భూస్వామి భాష మాట్లాడగలడా? అటెండర్‌కు ఆఫీసరు భాష అంటుతుందా? బాంచ భాష, బాసు భాష జమీన్ ఆస్మాన్ ఫరకు! భాషకు కులం, మతం, ప్రాంతం, జెండర్, చిన్న, పెద్ద, ధనిక, పేద ఉంటాయి. బూతులు ఉన్నాయని, అర్థం కావని, మా రచనలను చీకటి చేసింది ఆంధ్ర ఆధిపత్య మెయిన్‌స్ట్రీమ్ సాహిత్యం. ఆశ్చర్యమేంటంటే, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నంక తెలంగాణ శిష్టులు "మీ పల్లె భాషని మార్చుకోండి ఎవరికర్తమైతదది? శిష్ట తెలంగాణ వ్యవహారికం రాయండి" శిష్టభాష అనడంలోనే కులం ఉంది. ఇప్పుడు గూగుల్, ఏఐ టెక్నాలజీలు వచ్చాక కూడా భాష మీద కులమే అధిపత్యం చేస్తున్నది. 'చెప్పు' అని అడిగితే పాదరక్ష అని జవాబిస్తది ఏఐ. తెలంగాణ మాండలిక పదాలు గూగుల్, ఏఐ లలో ఉండకపోవడం కూడా మా భాష మీద జరుగుతున్న కులవివక్షే! మా తెలంగాణ మట్టి భాషని ఒకవైపు ఆధిపత్య భాషా సంస్కృతులు అడ్డుకుంటుంటే, ఇప్పుడు టెక్నాలజీ అడ్డుకుంటున్నది. భాషా వివక్ష చావలేదు. ఆ వివక్ష డిజిటలైజ్ అయింది. మొదటి కథ 'శుద్ధి చెయ్యాలె' నుంచీ, ఇప్పుడు 'గునుగుపూలు' ఆత్మకథనమ్ వరకూ సాగిన మీ సాహిత్య ప్రస్థానం గురించి? ప్రభుత్వ కళాశాలలో పాఠాలు చెబుతున్న కాలంలో, నా కులమేమిటో తెలిసి అద్దింటి యజమాని, నా సామాన్లు బైట పడేయించిన అవమానం నన్ను తీవ్రంగా గాయపరిచిన కథే 'శుద్ధి చెయ్యాలె'. పైటలు తగలేయాలనీ నినదిస్తుంటే, శ్రమ మహిళలకు కొంగు బొచ్చె మీద కావలి వుండదని అది సర్వ శ్రమలు చేస్తుందనీ, డప్పు తయారీలో మాదిగ మహిళ లున్నా దాన్ని వాయించే కాడ నిషేధాలున్న కవిత్వమే 'అయ్యయ్యో దమ్మక్క' సంపుటి. మా జీవితాలను బయటివారు రాసే కంటే, ఎవరి గాయాల లోతులను వారు రచనల ద్వారా వ్యక్తం చేయడమే సరైనదని అంబేద్కర్ ఉద్య మాల ద్వారా వచ్చిన చైతన్యంతో, నా స్వీయ అనుభవాలు, నా చుట్టూత అల్లుకున్న అట్టడుగు మనుషుల జీవితానుభవాలతో వచ్చిందే 'రాయక్క మాన్యెం' (కథల సంపుటి). ఇంకా 'చరిత్రల్ని చెరిగిపోస్తూ..' (సాహిత్య విమర్శ వ్యాసాల సంపుటి), 'రిజర్వేషన్ బోగి' (కథల సంపుటి), 'తెలంగాణి' (కవిత్వ సంపుటి) లను వెలువరించాను. 'మాక్క ముక్కుపుల్ల గీన్నె పోయింది' (120 కాలిక వ్యాసాలు), 'పంచాయితీరాజ్‌లో దళిత మహిళలు' (కథలు), 'ఒక్కొక్క పువ్వేసి...' (బహుజన మహిళా చరిత్రల కాలిక వ్యాసాలు)... నా యీ రచనలన్నీ అణగారిన జెండర్లు ఆధిపత్యకుల వ్యవస్థలతో జరిపిన సంఘర్షణలు, సంభాషణలు, సవాళ్లు. ఇక నేను తిరిగి, పెరిగిన నేల నెలవుల్ల చీకట్లు, వానలు, బురద, ముండ్లు, రాళ్ళు రప్పలు, అగడ్తలు దాటి వచ్చిన దారులు; నా సమాజం ఎదుర్కొంటున్న సంకుటాల నుంచి, సెప్పుల్లేని సెమట అడుగుల నుంచి చదువులతో ఎదిగి, సెక్రటేరియట్‌లో కొలువుల అందలాలు; నడిచొచ్చిన నా కాలాన్ని, ప్రాంతాన్ని, సామాజిక, జెండర్ అక్షరీకరించిన బతుకు చిత్రాలు నా 'గునుగుపూలు'. అమాసలు పున్నాలు కలిసి ఆడుకున్న ఆటల్ని, ఆపదల్ని తవ్విపోసుకున్న తంగేళ్లు నా ఆత్మకథనం 'గునుగు పూలు'. ఏరులు ఎదురెక్కిన ఎడ్డి కాలాన్ని తొలుసుకున్న తొవ్వలు నా 'గునుగు పూలు' ఆత్మకథనాలు. వీటి కొనసాగింపుల కొసలు మిగిలే వున్నయి.

# సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ డివిజన్లో పర్యటించారు ప్రధానంగా..

( జూలై - 27- హంస కలంవార్త )

కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ సర్వేనెంబర్ 18లో కెసిఆర్ ప్రభుత్వంలో మాజీమంత్రి కేటీఆర్ సహకారంతో నాలుగు ఎకరాల పైచిలుకు భూమిలో పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తెలుగు ఉర్దూ మీడియం స్కూలు మరియు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి సహకారంతో 50 లక్షల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కానీ రేవంత్ సర్కార్ వచ్చాక కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట్ల రూపాయల విలువ చేసే భూములను కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేశారు. కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ భూమికి చుట్టూరా ఫినిషింగ్ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. వీలైనంత త్వరగా అధికారులు స్కూల్ నిర్మాణ పనులకు బడ్జెట్ కేటాయించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పాఠశాలలను నిర్మించాలని కోరారు. ప్రభుత్వం సహకారం అందించకపోతే కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పాఠశాల భవనాలను నిర్మిస్తామని ఎమ్మెల్యే మాధవరం అన్నారు. హైడ్రాధికారులు రెవెన్యూ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కబ్జాలు చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదని ఎవరైనా కబ్జాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు .. అదేవిధంగా చెరువుల అభివృద్ధికి సహకరిస్తున్న హైడ్రా కమిషనర్ కు ధన్యవాదాలు తెలుపుతూ అభివృద్ధి చేస్తే కృతజ్ఞతలు చెబుతాం.. అలాగే ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే మాత్రం ఊరుకునేది లేదని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సభియా గౌసుద్దీన్.. మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ఎం, లింగాల ఐలయ్య, పిల్లి తిరుపతి, జిలాని, నూర్ ఖాన్, మోయిజ్, రియాజ్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు



# బాలానగర్ పోలీస్ స్టేషన్లో సీఐ టి. నర్సింహా రాజుకు ఘన వీడ్కోలు





( జూలై - 27- హంసకలం వార్త )

బాలానగర్ పోలీస్ స్టేషన్ నుండి గచ్చిబౌలి ట్రాఫిక్ సీఐగా బదిలీపై వెళ్లిన సీఐ టి. నర్సింహా రాజుకు బాలానగర్ పోలీస్ స్టేషన్లో సోమవారం ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బాలానగర్ సీఐ జి. ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని నర్సింహా రాజును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి జోన్ డీసీఏ రితిరాజ్, ఐపీఎస్, బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, అల్లాపూర్ సీఐ నవీన్ కుమార్, బాలానగర్ డిఐ సక్రమ్, ఎస్ఐలు హాజీ మియా, సరిత రెడ్డి, వినోద్ కుమార్, ఇతర సిబ్బంది హాజరై నర్సింహా రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. బాలానగర్ పోలీస్ స్టేషన్లో సుదీర్ఘకాలం సమర్థవంతంగా సేవలందించిన ఆయన విధి నిర్వహణను కొనియాడారు. ఈ సందర్భంగా డీసీపీ రితిరాజ్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో బదిలీలు సహజమైన ప్రక్రియ అని, ఒక పోలీస్ అధికారి అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ వీడ్కోలు పలకడం మంచి సంప్రదాయమని అన్నారు. గచ్చిబౌలి ట్రాఫిక్ విభాగంలోనూ అదే అంకితభావంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం సీఐ టి. నర్సింహా రాజు మాట్లాడుతూ, బాలానగర్ పోలీస్ స్టేషన్లో పనిచేసిన కాలంలో ఉన్నతాధికారులు, సహోద్యోగులు అందించిన సహకారం తనకు ఎంతో ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో తనకు అండగా నిలిచిన ప్రతి పోలీస్ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆ అనుభవాలను అందరితో పంచుకున్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్

## నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న

( జూలై - 27- హంస కలంవార్త )

కొంపల్లి--బహదూర్‌పల్లి రహదారి, మియాపూర్--గండిమైసమ్మ చౌరస్తా రహదారి అభివృద్ధి పనుల పురోగతిని తెలంగాణ రాష్ట్ర ఐటీ ి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరిశీలించారు. సోమవారం కుత్బుల్లాపూర్ మండలంలోని కొంపల్లి--బహదూర్‌పల్లి రహదారి, మియాపూర్--గండిమైసమ్మ చౌరస్తా రహదారి అభివృద్ధి పనులను పరిశీలించేందుకు విచ్చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు జిల్లా కలెక్టర్ మను చౌదరి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రహదారి అభివృద్ధి పనులలో భూనిర్వాసితులకు ముందుగా నష్టపరిహారం అందించాలని సైబరాబాదు కమీషనర్ సృజనకు సూచించారు. అటవీ శాఖ అనుమతులు సాధించి, ప్రజల ఎన్నో ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యుత్తుశాఖ వారి పనులలో భాగంగా ఎలక్ట్రిక్ పోల్ షిఫ్టింగ్ ఎంత వరకు అయ్యాయని, మిగిలినవి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్డు పనుల నిరంతరాయ అమలుకు వీలు కల్పించేందుకు, దూలపల్లి మరియు బహదూర్పల్లి గ్రామాలలో భూసేకరణ ప్రక్రియను ప్రాధాన్యతా క్రమంలో



వేగవంతం చేసి పూర్తి చేయాలని కొంపల్లి మరియు దుండిగల్ డిప్యూటీ కమిషనర్ను ఆదేశించడం జరిగింది. అటవీ ప్రాంతంలో ఉన్న అన్ని విద్యుత్ స్తంభాలను ఆగస్టు 15వ తేదీలోగా తరలించే పనిని, హెచ్ఎండిఏ సహకారంతో ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని టిజిఎస్పిడిసిఎల్ కు సూచించారు. విద్యుత్ స్తంభాల మార్పిడి పూర్తయిన వెంటనే మిగిలిన రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించి, సెప్టెంబర్ నెలాఖరులోగా మొత్తం రోడ్డు పని పూర్తయ్యేలా చూడాలని హెచ్ఎండిఏ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రాజెక్ట్ పరిధిలోని డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడానికి తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం, ప్రతిపాదిత తుఫాను నీటి కాలువ యొక్క అలైన్మెంట్తో సహా వివరణాత్మక ప్రతిపాదనను సిద్ధం చేసి, వీలైనంత త్వరగా పరిశీలన నిమిత్తం జవీజ కమీషనర్ కు సమర్పించాలని నవీణా ఆదేశాలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకెష్ కుమార్, డిసిలు , ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, హెచ్ఎండిఏ, టిజిఎస్పిడిసిఎల్, అటవీ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కాలనీ సమగ్రాభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

( జూలై - 27- హంస కలంవార్త )

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 129 - సూరారం డివిజన్ లక్ష్మి నగర్ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంక్షేమ సంఘం సభ్యులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన నామిరెడ్డి అమృత, ప్రధాన కార్యదర్శి హరి శంకర్ రావులతో పాటు నూతన వెల్ఫేర్ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, లక్ష్మీ నగర్ తో పాటు నియోజకవర్గంలోని అనేక కాలనీలు, బస్తీలలో కోట్లాది రూపాయల నిధులతో మౌలిక వసతులను అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా లక్ష్మీ నగర్ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండకల్ల యాదిరెడ్డి, కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి, కోల శ్రీకాంత్ ముదిరాజ్, వెల్ఫేర్ అసోసియేషన్ సలహాదారులు సురేష్, కె. రాఘవేందర్ రెడ్డి, ఇంద్రసేన, ప్రభు లింగం, కె.వి. రమణ, ఏ. వెంకటేశ్వర్ రావు, సభ్యులు సాయి ప్రేమ్, వెంకటప్ప రెడ్డి, ప్రసాద్ రెడ్డి,ఎన్. యశ్వంత్ రెడ్డి, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



### శంషిగూడ డివిజన్ పరిధిలోని శంషిగూడ లో జరుగుతున్న సర్ ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని



( జూలై - 27- హంస కలంవార్త )

డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి పరివేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ాౌ×= కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని కోరారు. బిఎల్ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో తమ పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు, బూతు లెవెల్ అధికారులు సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించేందుకు బిఎల్ఓలు కృషి చేయాలని, నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాల్, పోశెట్టిగౌడ్, సుధాకర్, అంజలి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే బాధ్యత మనందరిదని,SIR కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చేయాలని,**

( జూలై - 27- హంస కలంవార్త )



ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ .. మాదాపూర్ డివిజన్ పరిధిలోని వార్డ్ కార్యాలయం మరియు సాయి నగర్,మాదాపూర్,అరుణోదయ కాలనీ,సాయి నగర్ తండా నందు బిఎల్ఓ/బిఎల్ఏలు,స్థానిక నాయకులతో కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) పై సమీక్ష నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్,స్థానిక కాలనీ అధ్యక్షులు కోటేశ్వర్ రావు,లక్ష్మణ్,నాయకులు ప్రభు,వసంత్,కిట్టు,జగన్,రామస్వామి,సుధీర్,గోపాల్,శ్యామ్ ాయక్, సురేష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని రహదారుల విస్తరణ పనుల పర్యవేక్షణ మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో**

( జూలై - 27- హంస కలంవార్త )



జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ , మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు , కూన శ్రీశైలం గౌడ్ , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి . ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న అటవీ శాఖ అనుమతులు లభించేలా చర్యలు తీసుకుని పనులు ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ప్రోటోకాల్ కమిటీ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కావలి చెన్నయ్య మరియు డివిజన్ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు మరియు నియోజకవర్గ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులను అక్రమంగా తొలగిస్తున్న సర్పంచులపై చర్యలు తీసుకోవాలి

-డీఎల్పీఓకు వినతిపత్రం అందజేసిన, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు.

జమ్మిచేడు కార్తిక్

( జూలై - 27- హంస కలంవార్త )



జోగులాంబ గద్వాల జిల్లా గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను కొంతమంది సర్పంచులు ఎలాంటి నిబంధనలు పాటించకుండా, అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా విధుల నుంచి తొలగించడం తీవ్ర అన్యాయమని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు జమ్మిచేడు కార్తిక్ అన్నారు. ఈ సమస్యపై జిల్లా గ్రామీణ పంచాయతీ అధికారి (డీఎల్పీఓ)కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజారోగ్యాన్ని కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారిని అకారణంగా తొలగించడం వల్ల వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయని తెలిపారు. అక్రమంగా కార్మికులను తొలగించిన సర్పంచులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విధుల నుంచి తొలగించబడిన పారిశుద్ధ్య కార్మికులను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డీఎల్పీఓను కోరారు. అలాగే గ్రామపంచాయతీల్లో కార్మికుల హక్కులను పరిరక్షించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో.. బీరెల్లి దానయ్య, కొండాపురం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్--మల్కాజ్గిరి (అర్బన్) జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా నూతన పదాధికారులకు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఘన సన్మానం



( జూలై - 27- హంస కలంవార్త )

మేడ్చల్--మల్కాజ్గిరి (అర్బన్) జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా పదాధికారులుగా నియమితులైన సందర్భంగా నూతన పదాధికారులు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు నూతనంగా జిల్లా ఓబీసీ మోర్చా కమిటీలో పదాధికారులుగా నియమితులైన అత్కరి మల్లేష్, సతీష్ గౌడ్,పండుగ రేణుక, తేజస్విని,శ్రవణ్ కుమార్ మరియు దిలీప్ లను శాలువాలతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. నంతరం ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను ఎల్లప్పుడూ గుర్తిస్తుందని, వారి అంకితభావం, సేవాభావంకు తగిన సమయంలో తగిన గుర్తింపు, బాధ్యతలు అందజేస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఓబీసీల సంక్షేమం, సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, వాటి ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రయోజనం పొందేలా కృషి చేయాలని ఓబీసీ మోర్చా నూతన కమిటీ సభ్యులకు సూచించారు. జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు శేఖర్ యాదవ్ నాయకత్వంలో బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం మరింత చిత్తశుద్ధితో పనిచేస్తూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కోయంబత్తూరులో రామ్ చరణ్‌కు విజయవంతంగా ముగిసిన శస్త్రచికిత్స


-'పెద్ది' సినిమా షూటింగ్‌లో అయిన గాయానికి చికిత్స
-కోయంబత్తూరులోని గంగ ఆసుపత్రిలో శస్త్రచికిత్స
-అమెరికా స్పెషలిస్ట్ డాక్టర్ పర్యవేక్షణలో ఆపరేషన్

( జూలై - 27- హంస కలంవార్త )



టాలీవుడ్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కుడి చేతికి సోమవారం విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తయింది. తమిళనాడులోని కోయంబత్తూరులో గల గంగ ఆసుపత్రిలో వైద్యులు ఈ చికిత్సను నిర్వహించారు. 'పెద్ది' చిత్రం షూటింగ్ సమయంలో ఆయన మణికట్టుకు గాయం కావడంతో వైద్యులు ఈ శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరగా కోలుకుంటున్నారని వైద్య వర్గాలు వెల్లడించాయి. గంగ ఆసుపత్రి చైర్మన్, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎస్. రాజశేఖరన్ పర్యవేక్షణలో ఈ శస్త్రచికిత్స జరిగింది. గాయం తీవ్రత దృష్ట్యా, అమెరికాలోని మయామికి చెందిన అంతర్జాతీయ ప్రసిద్ధి గాంచిన హ్యాండ్, రిస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ అలెజాండ్రో బడియాను ప్రత్యేకంగా కోయంబత్తూరుకు రప్పించారు. డాక్టర్ రాజశేఖరన్, డాక్టర్ బడియా, డాక్టర్ ప్రవీణ్ భరద్వాజ్ నేతృత్వంలోని నిపుణులైన వైద్యుల బృందం ఈ సర్జరీని విజయవంతంగా పూర్తి చేసింది. గతంలో చిరంజీవికి ఎదురైన వెన్నెముక సమస్యకు కూడా డాక్టర్ రాజశేఖరన్ చికిత్స అందించారు. ప్రస్తుతం రామ్ చరణ్ వేగంగా కోలుకుంటున్నారని, ఆయన ఆరోగ్య పరిస్థితి అత్యంత సంతృప్తికరంగా ఉందని వైద్యులు తెలిపారు. మరో నాలుగు రోజుల పాటు ఆసుపత్రిలోనే వైద్యుల పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకున్న అనంతరం ఆయన హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' చిత్రంలోని యాక్షన్, రెజ్లింగ్ సన్నివేశాల చిత్రీకరణ సమయంలో రామ్ చరణ్‌కు ఈ మణికట్టు గాయమైంది.

## త్వరలో ప్లాస్టిక్ కరెన్సీ.. రూ.10, రూ.20 నోట్ల ట్రయల్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్



ప్రయోగాత్మక పరిశీలన కోసం వంద కోట్ల చొప్పున నోట్లను ముద్రించనున్న ఆర్బీఐ కాగితం నోట్లను రద్దు చేసే ఆలోచన లేదని ప్రభుత్వం స్పష్టీకరణ క్కువ కాలం మన్నిక, నకిలీని అరికట్టడం పాలిమర్ నోట్ల ప్రత్యేకత దేశంలో ప్లాస్టిక్ లేదా పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రూ. 10, రూ. 20 విలువ కలిగిన ప్లాస్టిక్ పాలిమర్ నోట్లను ప్రయోగాత్మకంగా పరీక్షించేందుకు భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్‌సభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. ఈ ప్రయోగాల్లో భాగంగా రూ. 10, రూ. 20 డినామినేషన్లలో వంద కోట్ల చొప్పున పాలిమర్ నోట్లను ఆర్బీఐ జారీ చేయనుంది. భారతీయ వాతావరణ పరిస్థితుల్లో ఈ నోట్ల మన్నిక, పనితీరును పరిశీలించడమే ఈ క్షేత్రస్థాయి పరీక్షల ప్రధాన ఉద్దేశం. ఈ ప్రయోగాలు విజయవంతమైతేనే, వీటిని దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడంపై తుది నిర్ణయం తీసుకుంటారు. అయితే, ప్లాస్టిక్ పాలిమర్ నోట్లను ప్రవేశపెడుతున్నంత మాత్రాన ప్రస్తుతం చలామణిలో ఉన్న కాగితపు నోట్లను రద్దు చేసే ప్రతిపాదన ఏదీ లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగితపు నోట్లతో పాటే పాలిమర్ నోట్లు కూడా సమాంతరంగా చెలామణిలో ఉంటాయని మంత్రి వివరించారు. సాధారణ కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువ కాలం మన్నిక

# కబ్జాదారుల నుంచి కాపాడాను: తనను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందన

-హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను తొలగించాలని హైకోర్టు ఆదేశం
-ఆయనపై 63 కోర్టు ధిక్కరణ కేసులు ఉండటంతో ఈ నిర్ణయం
-లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తులు కాపాడానని వివరణ ఇచ్చిన రంగనాథ్
-భూమాఫియానే తనపై తప్పుడు కేసులు పెట్టిందని ం ఆరోపణ

( జూలై - 27- హంస కలంవార్త )



హైడ్రా కమిషనర్ పదవి నుంచి తనను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలపై ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్ స్పందించారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, పార్కులను కాపాడటమే లక్ష్యంగా తాను పనిచేశానని ఆయన తెలిపారు. గత రెండేళ్లలో హైడ్రా ద్వారా సుమారు రూ. 1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను కబ్జాదారుల చెర నుంచి విడిపించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూమాఫియా, పలుకుబడి కలిగిన కబ్జాదారులే న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటివరకు ఆరు చెరువులను పూర్తిస్థాయిలో పునరుద్ధరించామని, మరో 20 చెరువుల పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. బడా బాబులు ఆక్రమణలో ఉన్న వందలాది చెరువులు, పార్కులు, వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను గత రెండేళ్లలో హైడ్రా స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి అప్పగించిందని పేర్కొన్నారు. ల్యాండ్ మాఫియా, భూకబ్జాదారులు తప్పుడు సమాచారంతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. లోతుకుంట భూముల విషయంలో ఒక రియల్ ఎస్టేట్ సంస్థ సుమారు రూ. 10,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించిందని, రూ. 2,500 కోట్ల విలువైన వారసత్వ శిలలను (హెరిటేజ్ రాక్ ఫార్మేషన్స్) ధ్వంసం చేసిందని రంగనాథ్ వివరించారు. పర్యావరణవేత్తలు, స్థానికుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకే తాము చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. తనపై ఉన్న 63 కేసులు కూడా ఇటువంటి కబ్జాదారులు పెట్టినవేనని, వాటిని న్యాయపరంగానే ఎదుర్కొంటానని ఆయన స్పష్టం చేశారు. సేవ్ ది రాక్ సొసైటీ, పర్యావరణవేత్తలతో పాటు స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగానే హైడ్రా రంగంలోకి దిగిందని రంగనాథ్ స్పష్టం చేశారు. ఎక్కడో మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న భూమిని చూపిస్తూ, 120 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించిన సదరు బిల్డర్, తనపై కోర్టు ధిక్కరణ కేసు వేశారని ఆయన వెల్లడించారు. బతుకమ్మ కుంట చెరువును కబ్జా చేయాలని చూసిన వారు, లోతుకుంటలో వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఆశించిన వారు, సామాన్యుల ప్లాట్లను ఆక్రమించి భారీ కాంప్లెక్స్‌లు నిర్మించాలని చూస్తున్న సంధ్యా శ్రీధర్ రావు, వేలాది మంది సింగరేణి కార్మికుల ప్లాట్స్‌లను కాజేయాలని చూసిన నల్ల మల్లారెడ్డి, క్రిమినల్ మాఫియాగా చెలామణి అవుతూ పరభుత్వ భూములను, సామాన్యుల ప్లాట్లను ఆక్రమించిన ముఖీం, వీరందరికీ హైడ్రా కమిషనర్‌గా తాను అడ్డుపడటమే చేసిన తప్పని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరందరూ కలిసి తనపై 63 కోర్టు ధిక్కారణ కేసులు వేశారని, వీటిని ఎదుర్కోవడానికి తానేమీ వెనుకంజ వేయడంలేదని స్పష్టం చేశారు. న్యాయస్థానాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, చట్టం పట్ల గౌరవంతోనే విధులు నిర్వహిస్తున్నానని రంగనాథ్ పేర్కొన్నారు.

## పార్టీ గురించి నాకు తెలుసు... అన్ని సందేహాలకు సమాధానం ఇస్తా: బొండా ఉమ

-అంబటితో వేదిక పంచుకోవడంపై బోండా ఉమాకు టీడీపీ నోటీసు!
-తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన చంద్రబాబు
-రేపు కమిటీ ముందు హాజరై వివరణ ఇస్తానన్న బోండా ఉమా
-పార్టీకి నష్టం కలిగించేలా తాను మాట్లాడలేదని స్పష్టీకరణ
-ముద్రగడ సభలో ఆయన గురించే మాట్లాడానని వెల్లడి

( జూలై - 27- హంస కలంవార్త )




పార్టీకి ఇబ్బంది కలిగించేలా తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని విజయవాడ టీడీపీ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. "నేనేంటో అధినేత చంద్రబాబు గారికి తెలుసు. పార్టీ అంటే ఏంటో నాకు తెలుసు" అని ఆయన అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు రేపు కమిటీ ముందు హాజరై అన్ని విషయాలపై పూర్తి వివరణ ఇస్తానని తెలిపారు. ముద్రగడ పద్మనాభం సంతాప సభలో వైసీపీ నేత అంబటి రాంబాబుతో వేదిక పంచుకోవడంపై టీడీపీ అధిష్ఠానం ఆయనను వివరణ కోరిన నేపథ్యంలో బోండా ఉమ పైవిధంగా స్పందించారు. జరిగినదంతా బహిరంగంగానే జరిగిందని, తాను వైసీపీ ఆఫీసులో ముసుగులో రహస్యంగా సమావేశం కాలేదని అన్నారు. గుంటూరులో జరిగిన ముద్రగడ పద్మనాభం సంతాప సభలో బొండా ఉమ, అంబటి రాంబాబు ఒకే వేదికపై ఆత్మీయంగా మాట్లాడుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ పరిణామంపై టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. ఏవైనా సమస్యలుంటే పార్టీ నాయకత్వంతో అంతర్గతంగా చర్చించాలని, ప్రతిపక్ష నేతలతో వేదికలు పంచుకుని పార్టీకి, ప్రభుత్వానికి నష్టం కలిగించేలా మాట్లాడటం సరికాదని ఆయన అభిప్రాయపడినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే, బొండా ఉమను పార్టీ కేంద్ర కార్యాలయానికి పిలిచి వివరణ తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడిని చంద్రబాబు ఆదేశించారు. అధిష్ఠానం ఆదేశాలపై స్పందించిన బోండా ఉమ, "రేపు సాయంత్రం 4 గంటలకు పార్టీ ఆఫీసుకు రమ్మన్నారు. కచ్చితంగా వెళతాను. వాళ్లకు ఏం అనుమానాలున్నాయో అన్నీ నివృత్తి చేస్తాను. అది ముద్రగడ పద్మనాభం గారి సంతాప సభ. అక్కడ ముద్రగడ గురించి కాకుండా మరొకరి గురించి ఎలా మాట్లాడతాం?" అని ప్రశ్నించారు. తనకు 1988లో కాపునాడు జరిగినప్పటి నుంచి ముద్రగడతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఆ అనుబంధంతోనే సభకు హాజరై ఆయన గురించి మాట్లాడానని వివరించారు. రేపు కమిటీ సభ్యులైన పల్లా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడులకు కూడా ఇదే విషయం చెబుతానని బొండా ఉమ పేర్కొన్నారు. మొత్తం మీద, ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కొద్ది రోజులకే సొంత పార్టీ ఎమ్మెల్యేకు అధిష్టానం వివరణ కోరడం, దానికి ఆయన తనదైన శైలిలో స్పందించడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది. రేపటి సమావేశంలో ఏం జరగనుందనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

## జంతర్ మంతర్ నిరసనలో 2,873 మంది నేరస్థులు.. ఫేషియల్ రికగ్నిషన్‌తో బట్టబయలు

-జంతర్ మంతర్ విద్యార్థుల నిరసనలో నేరస్థుల కలకలం
-వేల మంది నేర చరిత్ర గల వ్యక్తులు ఉన్నట్టు గుర్తింపు
-ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా వివరాలు సేకరించిన పోలీసులు
-వీరిలో 989 మందిపై హత్యజఘీ
-అత్యాచారం వంటి తీవ్రమైన కేసులు
-అల్లర్లు సృష్టించేందుకు పంపారా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు

( జూలై - 27- హంస కలంవార్త )



దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు నిర్వహించిన నిరసనలో భారీ సంఖ్యలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులు ఉన్నట్టు ఢిల్లీ పోలీసులు గుర్తించారు. జులై 20 నుంచి 25 మధ్య జరిగిన ఈ ఆందోళనల్లో ఏకంగా 2,873 మంది నేర నేపథ్యం ఉన్న వ్యక్తులు పాల్గొన్నారని పోలీసు వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్), ఇతర సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీరిని గుర్తించినట్టు ఓ సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. ఈ పరిణామం ఢిల్లీ పోలీసు వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. పోలీసులు గుర్తించిన ఈ వ్యక్తులలో చాలా మందిపై హత్య, అత్యాచారం, పోక్సో చట్టం కింద కేసులు, కిడ్నాప్, దోపిడీ వంటి తీవ్రమైన అభియోగాలు ఉన్నాయి. వీరిలో కనీసం 989 మంది అత్యంత తీవ్రమైన నేరాలకు పాల్పడినట్టుగా పోలీసులు అనుమానిస్తున్నారు. వీరిలో కొందరు పదేపదే నిరసన ప్రదేశానికి వచ్చి వెళ్లినట్టు పోలీసులు గుర్తించారు. విద్యార్థుల ముసుగులో సంఘ విద్రోహ శక్తులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా నిరోధించేందుకే జంతర్ మంతర్ వద్ద నిఘా పెంచినట్టు అధికారి వివరించారు. నిరసన ప్రదేశం యొక్క ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లతో పాటు, నగరంలోని కీలక ప్రాంతాలు, సరిహద్దు ప్రవేశ మార్గాల వద్ద పోలీసులు హై-రిజల్యూషన్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ ఎఫ్ఆర్ఎస్ కెమెరాలు తీసిన చిత్రాలను, వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన నేరస్థులు, పరారీలో ఉన్నవారు, హిస్టరీ-షీటర్ల వివరాలున్న డేటాబ్యాంక్‌తో పోల్చి చూశారు. ఈ ప్రక్రియలోనే ఇంత పెద్ద సంఖ్యలో నేరస్థులు ఆందోళనల్లో పాల్గొన్నట్టు బట్టబయలైంది. గుర్తించిన వారిలో ఎక్కువ మంది ఈశాన్య ఢిల్లీలోని సీలంపూర్, చాంద్ బాగ్, జాఫ్రాబాద్‌తో పాటు ఆగ్నేయ ఢిల్లీలోని జామియా నగర్, షాహీన్ బాగ్, ఓఖ్లా ప్రాంతాలకు చెందినవారని తేలింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకే వీరిని ఉద్దేశపూర్వకంగా నిరసన ప్రదేశానికి పంపారా? లేదా పాకిస్థాన్ నుంచి పనిచేసే సోషల్ మీడియా హ్యాండిల్స్ వీరిని ప్రభావితం చేస్తూ భద్రతా బలగాల గురించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నాయా? అనే కోణంలో పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జులై 20న జంతర్ మంతర్, ఇతర ప్రాంతాలలో జరిగిన హింసాత్మక ఘటనలలో వీరి ప్రమేయం ఉందా అనే దానిపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# స్టింగ్, రెడ్‌బుల్‌కు షాక్.. 'ఎనర్జీ డ్రింక్' పదం వాడొద్దని ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆదేశాలు

-ఎనర్జీ డ్రింక్' లేబుల్‌ను తొలగించాలని కంపెనీలకు ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆదేశం
-పెప్సీ, రెడ్ బుల్, మాన్‌స్టర్‌కు నిబంధనలు పాటించేందుకు 90 రోజుల గడువు
-శరీరానికి ఉత్తేజం' వంటి ప్రకటనలు తప్పుదారి పట్టించేవిగా గుర్తింపు
-భారత్‌లో 'ఎనర్జీ డ్రింక్స్'కు అధికారిక ప్రమాణాలు లేవన్న నియంత్రణ సంస్థ

( జూలై - 27- హంస కలంవార్త )

అధిక కెఫిన్ కలిగిన పానీయాలను 'ఎనర్జీ డ్రింక్స్'గా ప్రచారం చేయవద్దని భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) కీలక ఆదేశాలు జారీ చేసింది. పెప్సీ, రెడ్ బుల్, మాన్‌స్టర్ బెవరేజ్, రిలయన్స్, హెల్ ఎనర్జీ వంటి ప్రముఖ కంపెనీలు తమ ఉత్పత్తుల లేబుళ్ల నుంచి 'ఎనర్జీ డ్రింక్' అనే పదాన్ని, దానికి సంబంధించిన వర్ణనలను 90 రోజుల్లోగా తొలగించాలని స్పష్టం చేసింది. భారత్‌లో 'ఎనర్జీ డ్రింక్స్' పేరిట విక్రయిస్తున్న ఉత్పత్తులకు సంబంధించి ఎటువంటి అధికారిక ప్రమాణాలు లేవని ఎఫ్ఎస్ఎస్ఏఐ పేర్కొంది. 'శరీరానికి, మనసుకు ఉత్తేజాన్ని ఇస్తుంది' లేదా 'శారీరక బలహీనతను తగ్గిస్తుంది' వంటి ప్రకటనలు వినియోగదారులను తప్పుదోవ పట్టించే అవకాశం ఉందని ఈ సందర్భంగా అభిప్రాయపడింది. బ్రాండింగ్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారన్న ఆరోపణలతో గతంలోనే రెడ్ బుల్, పెప్సీకోకు చెందిన స్టింగ్, రిలయన్స్ క్యాంపా ఎనర్జీ వంటి బ్రాండ్‌లకు సంస్థ నోటీసులు జారీ చేసింది. ఇటీవల పరిశ్రమ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ సీఈఓ రజిత్ పున్హానీ ఈ అంశంపై స్పష్టతనిచ్చారు. ఈ క్రమంలో నిబంధనలకు కట్టుబడి ఉంటామని కంపెనీలు అంగీకరించడంతో, లేబుళ్ల మార్పునకు సంబంధించి ప్రభుత్వం 90 రోజుల గడువు ఇచ్చింది. దేశీయంగా ఎనర్జీ డ్రింక్స్ మార్కెట్ వేగంగా విస్తరిస్తోంది. ముఖ్యంగా 2017లో పెప్సీ కంపెనీ తక్కువ ధరకే 'స్టింగ్' బ్రాండ్‌ను పరిచయం చేయడంతో యువతలోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ వీటికి ఆదరణ గణనీయంగా పెరిగింది. యూరోమానిటర్ అంచనాల ప్రకారం, 2028 నాటికి భారత ఎనర్జీ డ్రింక్స్ మార్కెట్ విలువ 1.6 బిలియన్ డాలర్లకు చేరుకోనుంది.

# తమిళనాడులో ఈ నెల 31 నుంచి చికెన్ అమ్మకాలు బంద్... కారణం ఇదే!

-తమిళనాడులో జూలై 31 నుంచి చికెన్ అమ్మకాల నిలిపివేత
-ఫీడింగ్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న బ్రాయిలర్ కంపెనీలు
-అపరిశుభ్రంగా కోళ్ల రవాణా, విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపణ
-తమిళనాడు వ్యాపారుల నిర్ణయానికి పుదుచ్చేరి మద్దతు
-ప్రభుత్వ నిబంధనలు పాటించే వరకు బంద్ కొనసాగుతుందని ప్రకటనద

( జూలై - 27- హంస కలంవార్త )

తమిళనాడులో చికెన్ ప్రియులకు నిరాశ కలిగించే వార్త. రాష్ట్రవ్యాప్తంగా జూలై 31 నుంచి చికెన్ అమ్మకాలను నిరవధికంగా నిలిపివేయనున్నట్లు తమిళనాడు చికెన్ ట్రేడర్స్ ఫెడరేషన్ ప్రకటించింది. బ్రాయిలర్ కంపెనీలు ప్రభుత్వ ఫీడింగ్ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తుండటమే ఈ నిర్ణయానికి కారణమని స్పష్టం చేసింది. ఈ బంద్‌కు పుదుచ్చేరిలోని చికెన్ వ్యాపారులు కూడా మద్దతు ప్రకటించడంతో, రెండు ప్రాంతాల్లోనూ చికెన్ లభ్యతపై ప్రభావం పడనుంది.

**-అసలు వివాదం ఏంటి?**

తమిళనాడు చికెన్ ట్రేడర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు బి. దురైరాజ్ సోమవారం ఈ విషయంపై ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఫారం నుంచి కోళ్లను డెలివరీ చేయడానికి కనీసం 12 గంటల ముందు వాటికి మేత వేయడం ఆపివేయాలి. దీనిని "ఫీడ్ విత్‌డ్రాయల్" అంటారు. అయితే, బ్రాయిలర్ కంపెనీలు ఈ నిబంధనను ఏమాత్రం పాటించడం లేదని ఆయన ఆరోపించారు. డెలివరీ సమయం వరకు మేత వేయడం వల్ల, రవాణా సమయంలో కోళ్లు అపరిశుభ్రంగా మారుతున్నాయని, ఇది ప్రజారోగ్యానికి తీవ్ర ప్రమాదకరమని దురైరాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కంపెనీలు స్పందించకపోవడంతో, విక్రయాలు నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.



**-నిబంధనల వెనుక శాస్త్రీయ కారణం**

కోళ్లను వధకు పంపే ముందు 8 నుంచి 12 గంటల పాటు మేతను నిలిపివేయడం అనేది ఆహార భద్రతలో ఒక కీలకమైన ప్రక్రియ. ఇలా చేయడం వల్ల వాటి జీర్ణాశయం దాదాపుగా ఖాళీ అవుతుంది. దీనివల్ల రవాణా, ప్రాసెసింగ్ సమయంలో కోడి వ్యర్థాలు మాంసానికి అంటుకునే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. తద్వారా సాల్మొనెల్లా వంటి హానికారక బ్యాక్టీరియాలు -వ్యాపించకుండా నిరోధించవచ్చు. కంపెనీలు చివరి నిమిషం వరకు మేత వేయడం వల్ల, కోళ్ల జీర్ణవ్యవస్థ నిండుగా ఉంటుంది. ఇది రవాణా సమయంలో ఒత్తిడికి గురై వ్యర్థాలు బయటకు వచ్చేందుకు కారణమవుతుంది. ఫలితంగా కోళ్లు, అవి ఉండే పరిసరాలు అపరిశుభ్రంగా మారి, మాంసం కలుషితమయ్యే ప్రమాదం పెరుగుతుంది. ఈ అపరిశుభ్ర పరిస్థితులను నివారించి, వినియోగదారులకు నాణ్యమైన, సురక్షితమైన మాంసాన్ని అందించాలనే లక్ష్యంతోనే వ్యాపారుల సమాఖ్య ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిబంధనలను కంపెనీలు పాటించే వరకు తమ బంద్ కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.
ం

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోర్టు.. స్పందించిన కవిత

-పదేపదే కోర్టు ధిక్కరణకు పాల్పడటంతో రంగనాథ్ క్షమాపణను తిరస్కరించిన హైకోర్టు
-ఇది ప్రభుత్వ నిరంకుశ పోకడలకు నిదర్శనమన్న కవిత
-పేదలకు, ధనికులకు వేర్వేరు న్యాయాలు ఉండకూడదన్న కవిత
-హైడ్రా కమిషనర్‌గా కొనసాగుతున్న ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌ను ఆ పదవి -నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని
-ఆదేశించిన నేపథ్యంలో, మాజీ ఎంపీ, తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు
-కల్వకుంట్ల కవిత 'ఎక్స్' వేదికగా స్పందించారు.

( జూలై - 27- హంస కలంవార్త )

ప్రస్తుత ప్రభుత్వ నిరంకుశ ధోరణులను హైకోర్టు తీర్పు ఎండగట్టిందని, అక్రమ నిర్మాణాల సాకుతో పేదల ఇళ్లను కూల్చివేస్తున్న ప్రభుత్వానికి ఇది చెంపపెట్టు వంటిదని కవిత విమర్శించారు. ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని ఆమె డిమాండ్ చేశారు. న్యాయస్థానం ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘిస్తున్న హైడ్రా పనితీరుపై గతంలోనే హైకోర్టు తీవ్ర హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, ఆ సంస్థ తీరులో మార్పు రాలేదని ఆమె ఆక్షేపించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాస్తవాలను గ్రహించాలని, పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరొక న్యాయం అన్నట్లుగా కాకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు 3ఇదిలావుండగా, హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తప్పించాలని హైకోర్టు ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు ధిక్కరణ కేసుల్లో ఆయన పదేపదే నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని



తీవ్ర అసహనం వ్యక్తం చేసిన న్యాయస్థానం, ఆయన కోరిన క్షమాపణను తిరస్కరించింది. రంగనాథ్ స్థానంలో మరో సమర్థుడైన అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది.

# సీఐ నాగరాజు కేసులో మలుపు.. కస్టడీపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

-సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో సీఐ నాగరాజు కస్టడీపై సుప్రీంకోర్టు తీర్పు
-నిందితుడిని జైలు బయట విచారించేందుకు దర్యాప్తు సంస్థకు అనుమతి
-రాజమండ్రి జైలులోనే విచారించాలన్న హైకోర్టు ఆదేశాలను పక్కనపెట్టిన ధర్మాసనం
-విచారణ మొత్తం వీడియో రికార్డ్ చేయాలని, హింసించవద్దని స్పష్టమైన ఆదేశాలు

( జూలై - 27- హంస కలంవార్త )

కృష్ణలంక యువకుడు గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో నిందితుడిగా ఉన్న సీఐ నాగరాజు కస్టడీ విచారణపై సుప్రీంకోర్టు సోమవారం కీలక తీర్పును వెలువరించింది. నిందితుడిని రాజమండ్రి జైలులోనే విచారించాలంటూ గతంలో ట్రయల్ కోర్టు, హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సర్వోన్నత న్యాయస్థానం పక్కన పెట్టింది. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, దర్యాప్తునకు అనుకూలంగా ఈ ఆదేశాలు జారీ చేసింది. విచారణ కోసం సీఐ నాగరాజును



విజయవాడలోని దర్యాప్తు కేంద్రానికి గానీ, ఇతర సురక్షిత ప్రాంతాలకు గానీ తీసుకెళ్లి ప్రశ్నించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ కేసు దర్యాప్తు అధికారులకు విచారణ ప్రక్రియలో కీలక వెసులుబాటు లభించినట్లయింది. అయితే, కస్టడీ విచారణ సమయంలో నిందితుడిపై ఎలాంటి భౌతిక దాడి లేదా హింసకు పాల్పడరాదని సుప్రీంకోర్టు షరతు విధించింది. అంతేకాకుండా, విచారణ ప్రక్రియ మొత్తాన్ని తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేయాలని కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పుతో సీఐ నాగరాజు కస్టడీ విచారణపై కొనసాగుతున్న న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి.

# భారత వైమానిక స్థావరాలకు దగ్గర్లో చైనా అత్యాధునిక ఫైటర్ జెట్లు

-భారత సరిహద్దు సమీపంలో చైనా 11 జే-20 స్టెల్త్ జెట్లను మోహరింపు
-లడఖ్ సమీపంలోని హోటన్ ఏడు, అరుణాచల్ వద్ద మరో నాలుగు జెట్లు
-శాటిలైట్ చిత్రాల ద్వారా వెలుగులోకి వచ్చిన చైనా సైనిక సన్నాహాలు



( జూలై - 27- హంస కలంవార్త )

భారత సరిహద్దుకు సమీపంలో చైనా తన సైనిక కదలికలను మరోసారి ముమ్మరం చేసింది. తన అత్యాధునిక 'జే-20' 'మైటీ డ్రాగన్' స్టెల్త్ ఫైటర్ జెట్లలో కనీసం 11 విమానాలను భారత్‌కు సమీపంలోని రెండు కీలక వైమానిక స్థావరాల్లో మోహరించినట్లు తాజాగా వెల్లడైంది. జూన్ చివరి వారం, జూలై ప్రారంభంలో చేపట్టిన ఈ మోహరింపులకు సంబంధించిన వివరాలు వాణిజ్య ఉపగ్రహ చిత్రాల (కమర్షియల్ శాటిలైట్ చిత్రాలు) ద్వారా వెలుగులోకి వచ్చాయి. జూలై 9వ తేదీ నాటి ఉపగ్రహ చిత్రాల ప్రకారం, జిన్‌జియాంగ్‌లోని హోటన్ ఎయిర్‌బేస్‌లో ఏడు జే-20 జెట్లు ఒకేచోట మోహరించి ఉన్నాయి. ఈ వైమానిక స్థావరం లడఖ్‌లోని లేహ్‌కు 389 కిలోమీటర్ల దూరంలో ఉండగా, భారత వాయుసేనకు వ్యూహాత్మకంగా కీలకమైన దౌలత్ బేగ్ ఓల్డీ ఎయిర్‌ఫీల్డ్‌కు కేవలం 245 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఒకే స్థావరంలో ఇన్ని జే-20 జెట్లు కనిపించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. మరోవైపు, టిబెట్‌లోని డామ్‌క్సంగ్ ఎయిర్‌బేస్‌లో మరో నాలుగు జే-20 జెట్లను గుర్తించారు. ఈ స్థావరం అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌కు సుమారు 344 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ పరిణామాలపై మాజీ ఫైటర్ పైలట్ సమీర్ జోషి విశ్లేషిస్తూ, "ఎత్తైన పీఠభూమి ప్రాంతాల్లో ఐదో తరం ఫైటర్ జెట్లను నడపడం చైనా వాయుసేనకు ఇప్పుడు ఒక సాధారణ ప్రక్రియగా మారింది. ఇది కేవలం హెచ్చరిక మాత్రమే కాదు. భారత వాయుసేన ఇకపై ఉత్తర సరిహద్దులో స్టెల్త్ విమానాల ముప్పును ఒక ప్రామాణిక సవాలుగా పరిగణించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కౌంటర్-స్టెల్త్ సెన్సార్లు, సమీకృత వాయు రక్షణ వ్యవస్థల అవసరం ఎంతైనా ఉంది" అని పేర్కొన్నారు. జే-20 లోని అత్యాధునిక స్టెల్త్ పరిజ్ఞానం కారణంగా, భారత వాయుసేనలోని రఫేల్ వంటి విమానాల కంటే దీని రాడార్ సిగ్నేచర్ చాలా తక్కువగా ఉంటుంది. ప్రస్తుతం భారత్ వద్ద పూర్తిస్థాయి స్టెల్త్ ఫైటర్ జెట్‌లు అందుబాటులో లేవు. దేశీయంగా అభివృద్ధి చేస్తున్న అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ క్రియాశీలక వినియోగంలోకి రావడానికి కనీసం మరో దశాబ్ద కాలం పట్టే అవకాశం ఉంది. కాగా, చైనా తన జే-20 విమానాల ఉత్పత్తిని వేగవంతం చేస్తోంది. 2026 నాటికి వీటి సంఖ్య 500కు చేరుకోవచ్చని రక్షణ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# సీఈవో, సీఎఫ్ఓలకు రూ.1 లక్ష చొప్పున జరిమానా విధించిన హెచ్‌డీఎఫ్‌సీ -

-ఎంఎస్ఆర్‌డీసీ డిపాజిట్ల సమీకరణలో అవకతవకలపై అంతర్గత విచారణ
-ఇది వ్యాపార పరిధిని దాటడమే తప్ప దురుద్దేశం కాదని బోర్డు నిర్ధారణ
-ఆర్‌బీఐ నిబంధనలను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడి

( జూలై - 27- హంస కలంవార్త )




దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) శశిధర్ జగదీశన్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ఓ) శ్రీనివాసన్ వైద్యనాథన్‌లపై రూ. 1 లక్ష చొప్పున జరిమానా విధించింది. రిటైల్ అసెట్స్ గ్రూప్ హెడ్ అరవింద్ వోహ్రాపై కూడా ఇదే మొత్తంలో జరిమానా వేసింది. ఈ మేరకు సోమవారం నాడు బ్యాంక్ ఒక ప్రకటన విడుదల చేసింది. మహారాష్ట్ర స్టేట్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఎస్ఆర్‌డీసీ) నుంచి డిపాజిట్లను సమీకరించే విషయంలో జరిగిన అవకతవకలపై బ్యాంకు అంతర్గత విచారణ చేపట్టింది. 2017, 2021 సంవత్సరాల్లో జరిగిన ఈ డిపాజిట్ల సమీకరణపై స్వతంత్ర డైరెక్టర్లతో కూడిన ప్రత్యేక క్రమశిక్షణా కమిటీ దర్యాప్తు నిర్వహించింది. జూలై 23న జరిగిన బోర్డు సమావేశంలో ఈ కమిటీ నివేదికను సమీక్షించారు. సంబంధిత అధికారుల ప్రవర్తన "వ్యాపార పరిధిని దాటడం" కిందకు వస్తుందని, అయితే ఇందులో ఎలాంటి దురుద్దేశం లేదా వ్యక్తిగత లాభం లేదని బోర్డు నిర్ధారణకు వచ్చింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించడంలో ఎటువంటి అలసత్వం ఉండకూడదనే ఉద్దేశంతో, కమిటీ సిఫార్సుల మేరకు బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. ముగ్గురు ఉన్నతాధికారులకు జరిమానాతో పాటు హెచ్చరిక లేఖలు జారీ చేసింది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఇతర ఉద్యోగులకు కూడా హెచ్చరిక లేఖలు ఇచ్చింది. విచారణ ఆర్‌బీఐకి తెలియజేయాలని బోర్డు ఆదేశించింది.

# బిజినెస్

## ఫ్లిప్‌కార్ట్‌లో రియల్‌మీ 'పీ సిరీస్' హవా అమ్మకాల్లో సరికొత్త రికార్డులు




భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో ప్రముఖ బ్రాండ్ రియల్‌మీ తన పునరాగమనాన్ని ఘనంగా చాటుతోంది. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని విడుదల చేసిన 'పీ సిరీస్' స్మార్ట్‌ఫోన్లు అమ్మకాల్లో సంచలనం సృష్టిస్తూ కీలక మైలురాళ్లను అందుకున్నాయి. ఆన్‌లైన్ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో ఈ సిరీస్ అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది.ఫ్లిప్‌కార్ట్ గణాంకాల ప్రకారం.. 2026 ప్రథమార్ధంలో ఈ ప్లాట్‌ఫామ్‌పై అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన స్మార్ట్‌ఫోన్ లైనప్‌గా రియల్‌మీ 'పీ సిరీస్' నిలిచింది. మార్కెట్ వాటా పరంగా రెండో స్థానాన్ని దక్కించుకుంది. అంతేకాకుండా 2026 జులై 1 నుంచి ఇప్పటివరకు ఫ్లిప్‌కార్ట్‌లో అత్యధికంగా అమ్ముడైన స్మార్ట్‌ఫోన్ సిరీస్‌గా రికార్డు సృష్టించింది. ఇది వినియోగదారుల నుంచి ఈ ఫోన్లకు ఉన్న బలమైన డిమాండ్‌ను స్పష్టం చేస్తోంది.వివిధ ధరల శ్రేణుల్లోనూ రియల్‌మీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఫ్లిప్‌కార్ట్‌లో రూ.10,000 నుంచి రూ.15,000 ధరల విభాగంలో నంబర్ 1 స్థానంలో నిలిచింది. అలాగే, రూ.15,000 - రూ.20,000, రూ.20,000 - రూ.25,000 సెగ్మెంట్లలోనూ టాప్ 3 బ్రాండ్‌లలో ఒకటిగా స్థానం సంపాదించింది.కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ నివేదిక ప్రకారం.. 2026 రెండో త్రైమాసికంలో భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్ మొత్తం 10 శాతం క్షీణించినప్పటికీ, రియల్‌మీ మాత్రం తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. గతేడాది ఇదే సమయానికి 9.6 శాతంగా ఉన్న తన మార్కెట్ వాటాను 10 శాతానికి పెంచుకోవడం విశేషం.ఈ విజయంపై రియల్‌మీ గ్లోబల్ ప్రొడక్ట్ మార్కెటింగ్ హెడ్ ఫ్రాన్సిస్ వోంగ్ మాట్లాడుతూ.. "పీ సిరీస్ విజయం మా ఈ-కామర్స్ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి. మా పోర్ట్‌ఫోలియోను సరళీకృతం చేసి, వినియోగదారులకు నచ్చే ఉత్పత్తులపై దృష్టి సారించడం వల్లే ఈ వృద్ధి సాధ్యమైంది. రాబోయే పండుగ సీజన్‌కు ముందు ఇది మాలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది" అని తెలిపారు.

## ఇండేన్ గుడ్‌న్యూస్- బుక్ చేసిన 4 గంటల్లోనే గ్యాస్ డెలివరీ!



ఎల్పీజీ వినియోగదారులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) కొత్త సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'ఇండేన్ ఎక్స్‌ట్రాలైట్ నౌ' పేరుతో తేలికైన 10 కిలోల కాంపోజిట్ గ్యాస్ సిలిండర్‌ను ప్రవేశపెట్టడంతో పాటు, బుక్ చేసిన నాలుగు గంటల్లోనే ఇంటికే డెలివరీ చేసే సేవను ప్రారంభించింది. ప్రస్తుతం ఈ సేవను ఎంపిక చేసిన నాలుగు నగరాల్లో ప్రారంభించినట్లు సంస్థ ప్రకటించింది. సంప్రదాయ ఉక్కు సిలిండర్లతో పోలిస్తే కొత్త 10 కిలోల కాంపోజిట్ సిలిండర్ బరువు తక్కువగా ఉంటుంది. దీంతో దాన్ని మోయడం, తరలించడం, వినియోగించడం మరింత సులభమవుతుందని ఇండియన్ ఆయిల్ తెలిపింది. గృహ వినియోగంతో పాటు చిన్న వ్యాపార అవసరాలకు కూడా ఇది అనుకూలంగా ఉంటుందని పేర్కొంది. బుక్ చేసిన నాలుగు గంటల్లోనే సిలిండర్‌ను ఇంటికే అందించేలా కొత్త సేవను రూపొందించింది. ఈ సేవలో వినియోగదారులకు మరికొన్ని సౌకర్యాలు కూడా కల్పించారు. తమకు అనుకూలమైన డెలివరీ సమయాన్ని ఎంచుకునే అవకాశం కల్పించారు. డిజిటల్ విధానంలో సులభంగా బుక్ చేసుకునే సదుపాయం కూడా అందుబాటులో ఉంటుంది. దీంతో గ్యాస్ బుకింగ్ ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా మారుతుందని సంస్థ తెలిపింది. ప్రస్తుతం పుణే, గురుగ్రామ్, ఇండోర్, కోయంబత్తూరు నగరాల్లో ఈ కొత్త సేవ అందుబాటులో ఉంది. వినియోగదారుల స్పందనను బట్టి త్వరలో మరిన్ని నగరాలకు విస్తరించనున్నట్లు ఇండియన్ ఆయిల్ వెల్లడించింది. అలాగే 5 కిలోల ఇండేన్ ఛోటూ సిలిండర్‌కు కూడా నాలుగు గంటల్లో డెలివరీ సేవను విస్తరించింది. చిన్న కుటుంబాలు, విద్యార్థులు, చిరు వ్యాపారులు ఎక్కువగా వినియోగించే ఈ సిలిండర్‌ను కూడా త్వరగా అందించేలా చర్యలు తీసుకుంది.

## చైనా చిప్ మేకర్ బంపర్ లిస్టింగ్- తొలిరోజే ఇన్వెస్టర్లకు 500 శాతానికి పైగా లాభాలు!




చైనాకు చెందిన మెమొరీ చిప్ తయారీ దిగ్గజం సీఎక్స్ఎంటీ కార్ప్ స్టాక్ మార్కెట్లో నూతన చరిత్ర సృష్టించింది. షాంఘై స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో సోమవారం ట్రేడింగ్ ప్రారంభమైన తొలిరోజే ఈ కంపెనీ షేర్లు 500 శాతానికి పైగా వృద్ధిని నమోదు చేసి ఇన్వెస్టర్లను విస్మయానికి గురిచేశాయి. ఈ అనూహ్యమైన పెరుగుదలతో, చైనాలోనే అత్యంత విలువైన లిస్టెడ్ కంపెనీగా సీఎక్స్ఎంటీ అవతరించింది.ఈ ఐపీఓలో ఒక్కో షేరు ధరను 8.66 యువాన్‌లుగా నిర్ణయించగా, మార్కెట్లో 49.50 యువాన్‌ల వద్ద లిస్ట్ అయింది. ట్రేడింగ్ సమయంలో ఒక దశలో షేరు విలువ ఏకంగా 55 యువాన్‌ల స్థాయికి చేరుకుంది. ఈ భారీ ర్యాలీ ఫలితంగా కంపెనీ మార్కెట్ విలువ సుమారు 3.56 ట్రిలియన్ యువాన్‌లకు పెరిగింది. తద్వారా, ఇప్పటివరకు దేశంలోనే అత్యంత విలువైన సంస్థగా ఉన్న ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ చైనా (ఐసీబీసీ)ను సీఎక్స్ఎంటీ అధిగమించింది.ఈ ఏడాది ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఐపీఓగా నిలిచిన సీఎక్స్ఎంటీ, పబ్లిక్ ఇష్యూ ద్వారా 57.9 బిలియన్ యువాన్‌లను సమీకరించింది. డైనమిక్ ర్యాండమ్ యాక్సెస్ మెమొరీ (డీఆర్ఏఎం) చిప్‌ల తయారీలో చైనాలోనే అగ్రగామిగా ఉన్న ఈ సంస్థ, అంతర్జాతీయంగా నాలుగో అతిపెద్ద తయారీదారుగా గుర్తింపు పొందింది. ఈ చిప్‌లను ప్రధానంగా స్మార్ట్‌ఫోన్లు, పర్సనల్ కంప్యూటర్లు, సర్వర్లు, ఏఐ డేటా సెంటర్లలో విస్తృతంగా వినియోగిస్తారు. అమెరికా విధిస్తున్న టెక్నాలజీ ఆంక్షల నడుమ, సెమీకండక్టర్ రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్న చైనా ఆకాంక్షలకు ఈ ఐపీఓ నిధులు వెన్నుముకగా నిలవనున్నాయి. సేకరించిన నిధులను ఉత్పత్తి సామర్థ్యం పెంపుతో పాటు పరిశోధన-అభివృద్ధి కార్యకలాపాలకు వినియోగించనున్నట్లు కంపెనీ వెల్లడించింది.

## 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు నా కల నెరవేరింది: వైభవ్ సూర్యవంశీ




ఇంటర్నెట్ డెస్క్:
జింబాబ్వేతో టీ20 సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన భారత యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ బీసీసీఐకి ఇంటర్వ్యూ ఇచ్చాడు. తన బ్యాటింగ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఈ సిరీస్‌లో రెండు హాఫ్ సెంచరీలు చేసిన వైభవ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు వచ్చిన సంగతి తెలిసిందే. భారత క్రికెట్ చరిత్రలోనే ఈ ఘనత సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా వైభవ్ చరిత్ర సృష్టించాడునా కల నెరవేరింది. నా అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో తొలిసారి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్ అవార్డులు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. నా మీద నేను పెట్టుకున్న నమ్మకం వల్లే ఇలాంటి ఇన్నింగ్స్ ఆడగలిగాను. జట్టుకు మంచి ఆరంభం అందించాలనేదే నా లక్ష్యం. మంచి ప్రారంభం లభిస్తే దానిని పెద్ద ఇన్నింగ్స్‌గా మలచాలని ప్రయత్నిస్తాను. హరారేకు వచ్చిన తర్వాత రెండు, మూడు రోజులు మా సన్నాహాలు చాలా బాగా జరిగాయి. అండర్-19 ప్రపంచ కప్‌లో కూడా ఇక్కడే ఆడాను. కెప్టెన్, కోచ్‌లు, జట్టు సభ్యులంతా నాపై నమ్మకం ఉంచారు. వారి మద్దతు ఎంతో ఆనందం ఇచ్చింది' అని వైభవ్ పేర్కొన్నాడు.

## ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్: భారత షూటర్ల హవా ఈషా సింగ్‌కు స్వర్ణం




ఇంటర్నెట్ డెస్క్: చైనాలోని హాంగ్‌ఝౌలో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ పోటీల్లో భారత షూటర్లు సత్తా చాటారు. 25 మీటర్ల పిస్టల్ విభాగంలో ఈషా సింగ్ పసిడి పతకం సాధించింది. మరోవైపు ఒలింపిక్ పతక విజేత మను బాకర్ కాంస్య పతకం నెగ్గింది. దీంతో ఈ విభాగంలో భారత్‌కు డబుల్ పోడియం లభించింది. 21 ఏళ్ల హైదరాబాద్ షూటర్ ఈషా ఫైనల్లో అసాధారణ ప్రదర్శన కనబర్చింది. 40 హిట్స్‌తో అగ్రస్థానంలో నిలిచింది. కఠినమైన షూట్-ఆఫ్‌ను దాటుకుని పోటీలో నిలిచిన మను బాకర్ చివరకు 28 హిట్స్‌తో కాంస్య పతకాన్ని అందుకుంది. క్వాలిఫికేషన్‌లో మను బాకర్ 586-20ఇ స్కోరుతో అగ్రస్థానంలో నిలవగా, ఈషా సింగ్ 585-18ఇతో రెండో స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించింది. అయితే ఫైనల్‌లో మాత్రం మను బాకర్‌ను వెనక్కి నెట్టి ఈషా సింగ్ స్వర్ణం సాధించింది.

**-ఒత్తిడిని జయించా: ఈషా**

స్వర్ణ పతకం సాధించిన అనంతరం ఈషా తన గెలుపుపై మాట్లాడింది. గత ప్రపంచకప్‌లో రికార్డు స్థాయి ప్రదర్శన చేసిన తర్వాత ఈసారి తనపై అంచనాలు పెరిగాయని, వాటిని అధిగమించడమే పెద్ద సవాల్‌గా మారిందని చెప్పింది. 'మునిచ్‌లో పతకం సాధించిన తర్వాత ఈ పోటీలో ఒత్తిడి మరింత ఎక్కువగా అనిపించింది. విజయాలు పెరిగే కొద్దీ బాధ్యత కూడా పెరుగుతుంది. ఆ ఒత్తిడిని అధిగమించి మరోసారి గెలవడం చాలా ఆనందంగా ఉంది. హాంగ్‌ఝౌ వేదిక నాకు ఎంతో ప్రత్యేకం. 2023 ఆసియా క్రీడల్లో ఇక్కడే నాలుగు పతకాలు గెలిచాను. ఈ రేంజ్, లైటింగ్, వాతావరణం నాకు బాగా తెలుసు. అదే ఫైనల్లో నాకు కలిసొచ్చింది' అని పేర్కొంది.

# స్పోర్ట్స్

## కామన్వెల్త్ గేమ్స్‌లో రజతం.. ముత్తుపాండికి నజరానా ప్రకటించిన సీఎం విజయ్




ఇంటర్నెట్ డెస్క్:
గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌లో వెయిట్ లిఫ్టింగ్ 65 కేజీల విభాగంలో రజత పతకం సాధించిన రాజా ముత్తుపాండికి తమిళనాడు ప్రభుత్వం నజరానా ప్రకటించింది. రూ.30 లక్షల నగదు బహుమతిని అందిస్తున్నట్లు తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ వెల్లడిం చారు. అంతర్జాతీయ వేదికపై అద్భుత ప్రదర్శనతో రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలిచిన ముత్తుపాండిని విజయ్ అభినందిం చారు.కామన్వెల్త్ గేమ్స్‌లో పురుషుల 65 కిలోల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో రజత పతకం సాధించిన రాజా ముత్తుపాండికి హృదయపూ ర్వక అభినందనలు. ఆయన విజయం తమిళనాడుకు ఎంతో గర్వకా రణం. ఈ ఘనత రాష్ట్ర యువతకు స్ఫూర్తిగా నిలవాలి. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను' అని సీఎం విజయ్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. తమిళనాడులోని తూత్తుకుడి జిల్లాకు చెందిన రాజా ముత్తుపాండి పురుషుల 65 కిలోల విభాగంలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. స్నాచ్ విభాగంలో తొలి ప్రయత్నంలో 126 కిలోలు ఎత్తడంలో విఫలమైన అతడు, రెండో ప్రయత్నంలో అదే బరువును విజయవంతంగా ఎత్తాడు. అనంతరం 129 కిలోల ప్రయత్నం విఫలం కావడంతో స్నాచ్‌లో 126 కిలోలతో సరిపెట్టుకున్నాడు. క్లీన్ అండ్ జెర్క్ విభాగంలోనూ తొలి ప్రయత్నంలో 158 కిలోలు ఎత్తలేకపోయిన ముత్తుపాండి.. ఆ తర్వాత పుంజుకుని రెండో ప్రయత్నంలో 160 కిలోలు విజయవంతంగా ఎత్తాడు. దీంతో మొత్తం 286 కిలోల బరువును ఎత్తి రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు.

## ‘మీ నమ్మకాన్ని ఎప్పటికీ మర్చిపోలేను’

## విజయ్‌కు అనిరుధ్ భావోద్వేగ సందేశం



తమిళనాడు ముఖ్యమంత్రి, నటుడు విజయ్‌కు సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ కృతజ్ఞతలు తెలిపాడు. ‘జన నాయగన్’తో పాటు ‘లియో’, ‘బీస్ట్’, ‘మాస్టర్’, ‘కత్తి’ చిత్రాల్లో కలిసి పనిచేసిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్టు చేశాడు. ఈ ప్రయాణం తనకు ఎంతో మధురమైనదని, భావోద్వేగాలతో నిండినదని పేర్కొన్నాడు. “మీతో కలిసి పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. నాపై మీరు ఉంచిన అపారమైన నమ్మకానికి ధన్యవాదాలు. ఈ జ్ఞాపకాలను జీవితాంతం మర్చిపోలేను. మన సంగీతం ఎప్పటికీ జీవిస్తుంది” అని అనిరుధ్ తన పోస్టులో రాసుకొచ్చాడు. ఈ సందర్భంగా విజయ్‌తో కలిసి ఉన్న ఫొటోను కూడా పంచుకున్నాడు.



విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తర్వాత విడుదలైన తొలి చిత్రం ‘జన నాయగన్’. ఇది విజయ్ నటించిన చివరి సినిమా కూడా. ఇందులో బాబీ డియోల్, పూజా హెగ్డే, మమితా బైజూ కీలక పాత్రలు పోషించారు. తెలుగు చిత్రం ‘భగవంత్ కేసరి’కి ఇది రీమేక్‌గా తెరకెక్కింది.

# ఒక్క పోస్ట్‌తో 3 లక్షల మంది ఔట్

# చిక్కుల్లో ప్రముఖ యాంకర్



ప్రముఖ నటి, టెలివిజన్ యాంకర్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ పియర్లీ మానే సోషల్ మీడియాలో భారీ సంఖ్యలో ఫాలోవర్లను కోల్పోయారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న విద్యార్థుల నిరసనలపై ఆమె చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణమయ్యాయి. కేవలం రెండు రోజుల్లోనే ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో 3 లక్షలకు పైగా ఫాలోవర్లను కోల్పోయినట్లు తెలుస్తోంది. వివాదానికి ముందు పెర్లీ మానీ ఇన్‌స్టాగ్రామ్‌లో సుమారు 27 లక్షల మంది ఫాలోవర్లు ఉండగా, అనంతరం ఆ సంఖ్య 24 లక్షలకు పడిపోయినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అలాగే యూట్యూబ్, ఫేస్‌బుక్ వేదికలపై కూడా పలువురు ఆమెను అన్‌ఫాలో చేస్తున్నట్లు కథనాలు వెలువడ్డాయి. వివరాల్లోకి వెళితే.. విద్యార్థుల నిరసనల నేపథ్యంలో పియర్లీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. విద్యార్థులంతా సురక్షితంగా ఉండాలని, ఎవరూ గాయపడకూడదని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. “భద్రత ప్రమాదంలో ఉన్నప్పుడు, ప్రాణాలను పణంగా పెట్టేంత గొప్ప ఉద్యమం ఏదీ ఉండదు” అని ఆమె వ్యాఖ్యానించారు. ఈ ఉద్యమం అసలు ఉద్దేశం పక్కదారి పట్టకుండా, విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి సారించాలని కోరారు. అయితే, ఆమె వ్యాఖ్యలు నిరసనల తీవ్రతను నీరుగార్చేలా ఉన్నాయని, అసలు సమస్యలను ప్రస్తావించడంలో ఆమె విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తాయి. వ్యతిరేకత పెరగడంతో ఆమె తన పోస్ట్ కామెంట్ సెక్షన్‌ను డిసేబుల్ చేశారు. ఈ వివాదం అంతటితో ఆగలేదు. తనను విమర్శిస్తున్న వారిని ఉద్దేశిస్తూ పియర్లీ కొన్ని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలు పోస్ట్ చేశారు. వాటిలో ఒక పోస్టులో ‘విఫలమైన దర్శకుడు’ ఒకరు తనపై విమర్శలు చేస్తున్నారని పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఆమె వ్యాఖ్యలు ప్రముఖ మలయాళ దర్శకుడు సిబి మలయిల్‌ను ఉద్దేశించినవేనని చాలా మంది భావించారు. మరో స్టోరీలో తనకు ఇష్టమైన రంగు కాషాయం అని, అది జాతీయ జెండాలో ఉందని పేర్కొనడం వివాదాన్ని మరింత పెంచింది. దీనిపై సిబి మలయిల్ కుమారుడు జో సిబి మలయిల్ తీవ్రంగా స్పందించారు. తన తండ్రిని ఉద్దేశించే పియర్లీ ఆ వ్యాఖ్యలు చేశారని, ఇది వ్యక్తిగత దాడి అని మండిపడ్డారు. విద్యార్థులను ఇళ్లకు తిరిగి వెళ్లమని సలహా ఇవ్వడం “అత్యంత తెలివి తక్కువతనం” అని ఆయన విమర్శించారు. మరో నటి మరీనా మైఖేల్ కూడా ఈ వివాదంపై స్పందిస్తూ, ఆన్‌లైన్ విమర్శలను హుందాగా ఎదుర్కోవాలని, వ్యక్తిగత విజయంగా చూడకూడదని సూచించారు. వివాదం ముదరడంతో పియర్లీ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలను డిలీట్ చేశారు. అయితే ఈ విషయంపై ఆమె ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఎలాంటి వివరణ ఇవ్వలేదు. ఈ సంఘటన సోషల్ మీడియాలో ప్రజాభిప్రాయానికి సున్నితమైన అంశాలపై సెలబ్రిటీల వ్యాఖ్యలు ఎంతటి ప్రభావాన్ని చూపుతాయో మరోసారి స్పష్టం చేసింది.

# రాజకీయాల్లోకి ధనుష్?

# అభిమానులకు కీలక పిలుపు!



ప్రముఖ నటుడు ధనుష్ తన పొలిటికల్ ఎంట్రీపై మరోసారి ఊహాగానాలకు తెరలేపారు. అభిమానులు తమ ఐక్యతను కేవలం సినిమా వేడుకలకే పరిమితం చేయకుండా, ప్రజా సేవ కోసం ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేయడంతో, ఆయన రాజకీయ రంగ ప్రవేశంపై చర్చ మొదలైంది. ఈ సందర్భంగా ధనుష్ మాట్లాడుతూ “ఇంతమంది ఒకేచోట చేరారు. ఈ ఐక్యతలో గొప్ప శక్తి ఉంది. దానికి ఓ ప్రయోజనం చేకూర్చాలి. కేవలం ఆడియో వేడుకలు, ఫ్యాన్స్ మీట్స్‌కే పరిమితం కాకుండా మనం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేయాలి. మీ ప్రాంతంలోని ప్రజలకు, మీ ఇంటి చుట్టుపక్కల నివసించే కుటుంబాలకు మీకు తోచిన సాయం చేయండి. మిమ్మల్ని చూసి నేను మరింత గర్వపడాలి. మీరు అది చేస్తారని నేను నమ్ముతున్నాను” అని తెలిపారు. ఈ వీడియో వైరల్ కావడంతో ‘దళపతి’ విజయ్ తర్వాత ధనుష్ కూడా రాజకీయాల్లోకి రాబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు. “తమిళనాడుకు ధనుష్ లాంటి విద్యావంతులు, ధైర్యవంతులైన నాయకులు అవసరం” అని ఒకరంటే, “త్వరలోనే ధనుష్ కొత్త పార్టీ ప్రకటన ఆశించవచ్చు” అని మరొకరు అభిప్రాయపడ్డారు. జాతీయ అవార్డుల విమర్శలపై స్పందన ఇదే కార్యక్రమంలో, జాతీయ అవార్డులపై వచ్చిన విమర్శలపైనా ధనుష్ స్పందించారు. 2024లో తన దర్శకత్వంలో వచ్చిన ‘రాయన్’ కంటే మెరుగైన తమిళ చిత్రాలు ఉన్నాయని అంగీకరించారు. అయితే, ఒకే ఏడాదిలో ఒక తమిళ నటుడికి రెండు జాతీయ అవార్డులు రావడం గొప్ప విషయమని, దాన్ని అందరూ సెలబ్రేట్ చేసుకోవాలని కోరారు. ‘కెప్టెన్ మిల్లర్’ చిత్రానికి గాను ధనుష్‌కు స్పెషల్ మెన్షన్ అవార్డు లభించగా, ‘రాయన్’ ఉత్తమ తమిళ చిత్రంగా ఎంపికైన సంగతి తెలిసిందే.

### లావణ్యపై బాడీ షేమింగ్.. అండగా నిలిచిన మెగా ఫ్యాన్స్



మెగా కుటుంబ కోడలు, నటి లావణ్య త్రిపాఠి తాజాగా బాడీ షేమింగ్‌కు గురయ్యారు. ప్రసవం అనంతరం ఆమె శరీర ఆకృతిలో వచ్చిన మార్పులపై సోషల్ మీడియా వేదికగా కొందరు నెటిజన్లు ప్రతికూల వ్యాఖ్యలు చేయడంతో మెగా అభిమానులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఈ ట్రోల్స్‌ను గట్టిగా తిప్పికొడుతూ లావణ్యకు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు. ఇటీవల ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హాజరైన లావణ్య, మునుపటి కంటే కాస్త బొద్దుగా కనిపించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వెలుగులోకి రావడంతో కొందరు నెటిజన్లు ఆమెను లక్ష్యంగా చేసుకుని ‘లావుగా అయ్యారు’, ‘ఆంటీలా కనిపిస్తున్నారు’ అంటూ అనుచితంగా వ్యాఖ్యానించారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌ను వివాహం చేసుకున్న లావణ్య, 2025 సెప్టెంబర్‌లో మగబిడ్డ (వాయువ్ తేజ్)కు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఆమె సినిమాలకు దూరంగా ఉంటూ తన సమయాన్ని పూర్తిగా మాతృత్వానికే కేటాయిస్తున్నారు. సాధారణంగా ప్రసవం తర్వాత హార్మోన్ల మార్పుల కారణంగా మహిళల శరీర బరువు పెరగడం అత్యంత సహజమైన విషయం. ఈ నేపథ్యంలో, ఒక నూతన తల్లిపై ఇటువంటి విమర్శలు చేయడం శోచనీయమని మెగా అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “ప్రసవానంతరం మహిళల శరీరంలో మార్పులు రావడం సహజం. గతంలో ఐశ్వర్య రాయ్, కాజల్ అగర్వాల్ వంటి అగ్ర కథానాయికలు కూడా ఇటువంటి పరిస్థితులను ఎదుర్కొన్నారు. సెలబ్రిటీలైనా, సామాన్యులైనా ప్రసవం తర్వాత తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడానికి కొంత సమయం పడుతుంది. ఈ బాడీ షేమింగ్ సంస్కృతికి స్వస్తి పలకాలి” అంటూ వారు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం లావణ్యకు మద్దతుగా మెగా అభిమానులు చేస్తున్న పోస్టులు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నాయి.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449